# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**సంబేపల్లి, మేజర్ న్యూస్:**సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ 191913/- రూపాయల చెక్కును సంబేపల్లి మండలం, సంబేపల్లి టౌన్ కు చెందిన యండపల్లి శ్వేత, బాధితురాలికి అందజేశారు,ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు,పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు. ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు కలకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ఆయనకు ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు.

## జగన్ కోరితే సీఎం చంద్రబాబుతో కలిపిస్తా

**-ఎమ్మెల్సీకి నాకు ఉన్న గ్యాప్ త్వరలో తొలగిపోతుంది**

**-మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి**




**వేంపల్లె మేజర్ న్యూస్:**పులివెందుల నియోజకవర్గంలో నిలిచి పోయిన పనులను పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే హోదాలో జగన్ మోహన్ రెడ్డి కోరితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిపిస్తానని మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలోని ఉర్దూ గురుకుల పాఠశాలకు మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి విచ్చేశారు. ఈ నేపథ్యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందులకు ఉప ఎన్నిక రావడం ఖాయం అన్నారు. ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీకి వెళ్ళని జగన్ రెడ్డి ఎమ్మెల్యేగా అనర్హుడని చెప్పారు. వైఎస్ జగన్ రెడ్డి కుటుంబ సమస్యలతో పాటు వివేకానంద రెడ్డి కేసుకు చెందిన అనేక సమస్యలతో కొట్టుమిట్టుతున్నాడని చెప్పారు. ఈ సమయంలోనే తాను ప్రజలకు చేరు కావాలనే లక్ష్యంతో అసంపూర్తిగా నెలకొని ఉన్న పనులను పూర్తి చేసేందుకు దృష్టి పెట్టినట్లు చెప్పారు. పులివెందుల ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే హోదాలో జగన్ ముందుకు రావాలని కోరారు. సిఎం చంద్రబాబుతో జగన్ ను కలిపించడానికి తాను ముందు ఉంటానని చెప్పారు. జగన్ పాలనలో పులివెందులలో రోడ్లన్నీ

మిగతా 2లో

## కస్తూరిబా విద్యార్థినులు భద్రమేనా?



- కలెక్టర్ గారూ,,, ఈ నిర్లక్ష్యంపై దృష్టి సారించారూ!
- కస్తూరిబా బాలికల భద్రత పై ఇంత నిర్లక్ష్యమా?
- మగ పురుగు రాకూడదు అన్నారు,,,
- 24 గంటలు తలుపులు తెరిచే ఉంచారు,,,
- ఓబులవారిపల్లి కస్తూరిబాలో నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరు
- గేట్లు మూస్తే గాలి రాదా ?



## సారూ! అంత తొందరెందుకు?



**-వికలాంగుల జీవితాలపై నిర్లక్ష్యమా?**

**-తూతూ మంత్రంగా వెరిఫికేషన్,,,**

**-గంటలో పూర్తి చేస్తున్న సారూ?**

**-వికలాంగులకు భరోసా కొంచెం నిదానంగా పరిశీలించండి అంటున్న వికలాంగులు,,,**

**-రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వెరిఫికేషన్ నిర్లక్ష్యం,,,**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం నకిలీ వికలాంగుల పించన్‌లు తొలగించేందుకు ఏర్పాటుచేసిన వెరిఫికేషన్ కార్యక్రమం అనర్హులతో పాటు అర్హుల కొంప ముంచేలా ఉంది.ఎలా అర్హులు కొంప మునిగేలా చేసే వ్యవహారంలో ప్రభుత్వం తప్పు లేక పోయినా ఇక్కడ ఆ బాధ్యతలు చూసే డాక్టర్లు వ్యవహరిస్తున్న తీరుచూస్తుంటే సారూ వికలాంగులకు భరోసా పింఛను కొంచెం నిదానంగా చూడండి అంటూ విభిన్న ప్రతిభావంతులు వేడుకుంటున్నారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 వరకు వికలాంగులను పరిశీలించవలసిన వైద్యులు 12 గంటలకే తమ పనిని పూర్తిచేసుకుని వెళ్తుండడం చూస్తుంటే మరి ఎలా పరిశీలిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. మరి వైద్యులకు కేటాయించిన సమయాన్ని కాదని,తూతూ మంత్రంగా పరిశీలించడంతో పలువురు వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి నకిలీ వికలాంగుల పై చర్యలు తీసుకోవాల్సిన కార్యక్రమం కాస్త అసలైన వారికి ఎసురు కనిపిస్తుందనీ విమర్శిస్తున్నారు.

**గంటలో పరిశీలన పూర్తి...**

మిగతా 2లో

## వామికొండ పెండింగ్ పనులు వంద రోజుల్లో పూర్తి చేస్తాం

**-త్వరితగతన వామి కొండ రిజర్వాయర్ కింద పదివేల ఎకరాలకు నీరు అందిస్తాం**

**-ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డ, తెలుగుదేశ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి**



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని ముద్దనూరు మండలం మాదన్న గారి పల్లెలో రైతులతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలుగుదేశ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి అధికారులతో కలిసి ముఖాముఖి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామికొండ రిజర్వాయర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి వెంకటరామయ్య మాట్లాడుతూ 2020 నాటికి వాల్గొండ రిజర్వాయర్ 1.65 టీఎంసీ నీటిని నిల్వచేసే సామర్థ్యం ఉందని, ప్రస్తుతం 1.06 టీఎంసీలు నిల్వ ఉన్నాయని, ఈ వామి కొండ రిజర్వాయర్ ద్వారా 10,000 ఎకరాలకు తెలిపారు. ఈ రిజర్వాయర్ కుడి కాలువ ఆరు కిలోమీటర్లు ఉంటుందని దీని ద్వారా రెండు వేల ఎకరాలకు నీరు అందుతుందని. ఎడమ కాలువ 3.95 కిలోమీటర్స్ ఉంటుందని దీని ద్వారా 8000 ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. మామికొండ రిజర్వాయర్ ద్వారా ముద్దనూరు మండల కి 360 ఎకరాలకు నీరు అందుతుందని, ఎర్రగుంట్ల మండలంలో 5625 ఎకరాలకు అందుతుందని, వివిన్ పల్లె మండలానికి 3625 నీరందుతున్న తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులు బాగుండాలని ఉద్దేశంతోనే వారికి తాగు సాగునీరు అందించాలన్న ఉద్దేశంతోనే త్రికతో పనులు పూర్తిచేసి అందరికీ నీళ్లు ఇవ్వడమే తమ ఉద్దేశం అని తెలిపారు. తామంతా ఒకే పార్టీ అది రైతు పార్టీ అని తెలిపారు. పార్టీలకతీతంగా రైతులకు నీరు ఇవ్వడమే తమ లక్ష్యం అని తెలిపారు. కడప పార్లమెంటరీ ఎన్‌డిఏ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి, ముద్దనూరు ఎర్రగుంట్ల మండలాల ఎమ్మార్వోలు శోభన్ బాబు, నీటి పారుదల శాఖ అధికారులు, మండలంలోని నాయకులు,రైతులు పాల్గొన్నారు.


సూర్య



## మారుమూల గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**-మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**రామాపురం మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు సైతం మౌలిక సదుపాయాల కల్పనే ద్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ ల మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి అన్నారు . గురువారం మండల కేంద్రంలో10 లక్షల నిదులతో నిర్మించబోయే సిమెంట్ రోడ్డుకు కొబ్బరికాయ కొట్టిభూమి పూజ చేశారు. అనంతరం కుమ్మరిపల్లి పంచాయతీ నడిగడ్డ పల్లిలో 14 లక్షలు తో నిర్మించిన సిమెంట్ రోడ్డను ఆయన ప్రారంభించారు సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూలపల్లెకు సైతం రోడ్డు సౌకర్యం డ్రైనేజీ కాలువలు వీధిలైట్లు ఏర్పాటు చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకారాలు అందించాలన్నారు గత ప్రభుత్వం గ్రామాభివృద్ధి మరిచిపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి నోచుకోక వెనుకబడిపోయి ఉన్నారు. రాబోయే వేసవి కాలంలో రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా తాగునీటి సమస్య లేకుండా చేయడమే తమ లక్ష్యం అన్నారు అందుకోసం నీటి సమస్య ఉన్న చాలాగ్రామాలలో బోర్లు వేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలోని సిమెంట్ రోడ్డు భూమి పూజ చేసిన అనంతరం రాష్ట్ర మంత్రి కి టిడిపి నాయకుడు అయోధ్య పురం పట్టాభిరెడ్డి ఇంటి వద్ద తేనేటివిందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామాంజులు ఎంపీడీవో జాషువా ఈవోపీఆర్డి పట్నాయక్ మండల అధికారులు తెలుగుదేశం నాయకులు అయోధ్య పురం పట్టాభి రెడ్డి గాలివీటి సురేందర్ రెడ్డి చెన్న కృష్ణారెడ్డి అంజనారెడ్డి డాక్టర్ శ్రీనివాసులు సరస్వతి పల్లి సర్పంచ్ షేక్ మునీర్ భాష రామకృష్ణ గౌడ్ వెంకట్రామిరెడ్డి పప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి రాంబసిరెడ్డి శివారెడ్డి జిల్లాఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి మైక్రో వాటర్ షెడ్ పనులు ఆదర్శవంతం


**-పిఓ ఖాజామొహిద్దీన్**




**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లి మైక్రోవాటర్ షెడ్‌లో జరిగిన భూగర్భ జల అభివృద్ధి పనులు ఆదర్శవంతంగా ఉన్నట్లు వాటర్ షెడ్ పిఓ ఖాజా మొహిద్దీన్ కొనియాడారు. గురువారం వాటర్ షెడ్ చైర్మన్ పెద్ద శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వాటర్ షెడ్ యాత్రలో భాగంగా చెట్లవారిపల్లె పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో పివో మాట్లాడుతూ గుండ్ల పల్లెలో 32 అభివృద్ధి పనులకు 45 లక్షలు కొండలకింద ట్రెంచీలు, ఫారం పాండ్లు, రాతి కట్టడాలు తదితర పనులు చేపట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా చెట్లవారిపల్లెలో నీటి సంరక్షణపై రైతులు, విద్యార్థులచే ప్రతి నీటి బొట్టును కాపాడుతాం, నీటి వృధా అరికడతాం, మొక్కలు నాటి సంరక్షిస్తాం, పలు నినాదాల ప్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. టివోలు మేఘనాథ్, దీపక్, జేఈ పవన్ కుమార్ అన్నగారి పల్లి, గంగిరెడ్డిపల్లి,వాటర్షెడ్ చైర్మన్లు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ కంటాన్ని అక్రమంగా ఆన్లైన్ చేశారు

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం కుంపిణీపురం గ్రామంలో దాదాపు 40 సంవత్సరాలుగా వివిధ కులాల వారము జీవిస్తున్నామని, నేడు కొంతమంది వచ్చి ఆ స్థలం మాది అని, మా పేరుతో రిజిస్టర్ అయిందని ఖాళీ చేయాలని మమ్మల్ని బెదిరిస్తున్నారని కుంపిని పురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా కుంపిణీపురం గ్రామస్తులు మాట్లాడుతూ మండలంలోని నూకినేని పల్లె గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 66/13 లో ఒక ఎకరా 60 సెంట్లు గ్రామ కంఠం స్థలం ఉందని అన్నారు. అందులో దాదాపు 20 ఇండ్ల తో పాటు కొన్ని పాడుబడిన ఇండ్లు, ప్రభుత్వ రోడ్డు, చేతి బోరు ఉన్నాయని అన్నారు. గతంలో ఆ స్థలంలోనే కుమ్మరి వారు కుండలు చేసుకుని అమ్మేవారిని తెలిపారు. ప్రభుత్వ రికార్డులలో గ్రామ కంఠం గా ఉన్న స్థలాన్ని కొంతమంది వ్యక్తులు తప్పుడు రికార్డులను సృష్టించి, రెవిన్యూ వారిని మోసగించి వారి పేరుతో ఆన్లైన్ చేసుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం గత ఏడాది డిసెంబర్ నెలలో ఆ స్థలాన్ని రిజిస్టర్ చేసుకున్నారని అన్నారు. ఇప్పుడు వారు దౌర్జన్యంగా తాము నివసిస్తున్న స్థలాలలో జెసిబి లు పెట్టి చదును చేస్తూ తమను ఖాళీ చేయమని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



## జగన్ కోరితే సిఎం చంద్రబాబుతో కలిపిస్తా

**(మొదటి పేజీ తరువాయి)**అస్తవ్యస్తంగా తయారైనట్లు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం టిడిపి నేతలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే హోదాలో ఉన్నప్పుడు పులివెందుల సమస్యలపై బాధ్యత కూడ ఉండాలన్నారు. పులివెందులకు ఈసారి ఉప ఎన్నిక ఖాయమని చెప్పారు. ఉప ఎన్నికలు వస్తే ఎమ్మెల్యే జగన్ కు గుణపాఠం ప్రజలు చెప్తారని తెలిపారు. ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే అసెంబ్లీకి వెళ్ళకుండా ఇంటివద్దే ఉండడం శోచనీయం అన్నారు. అసెంబ్లీలో పులివెందుల సమస్యలుపై నైనా మాట్లాడేందుకు వెళ్లాలని సూచించారు. పెండింగ్ పనులు పూర్తి చేయించి పులివెందుల ప్రజల రుణం తీర్చుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తనకు స్నేహితుడుగా ఉన్నప్పటికీ అతనికి నాకు కొన్ని విబేధాలు ఉన్న విషయం వాస్తవమేనని అన్నారు. అయితే టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఇబ్బందులు లేకుండా ఇద్దరం కలిసి పని చేస్తామని



చెప్పారు. త్వరలో అన్ని సమస్యలు పరిష్కరం అవుతాయని చెప్పారు. విలేకరుల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ వీరభద్ర, శేషారెడ్డిలు పాల్గొన్నారు.

## సారూ! అంత తొందరెందుకు?

**(మొదటి పేజీ తరువాయి)** ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు వరకు వికలాంగుల వెరిఫికేషన్ సమయం కేటాయించి వారికి ఆన్లైన్లో అపాయింట్మెంట్ ఇవ్వడం జరిగింది. అయితే కొందరు సచివాలయ సిబ్బంది సదర్ వికలాంగులకు ఫోన్ కాల్ చేసి ఉదయమే రమ్మని చెప్పడం సదరు వైద్యుడు ఉదయం 11 గంటలకు వచ్చి ఏదో చూసాము అంటే చూశాను అనే కేవలం గంట సమయంలో అందరిని పిలిపించి 'మీ సమస్య ఏమి అని అడగడం, సరే వెళ్లండి ఏం చెప్పడం చూస్తుంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఒకవేళ ఎవరైనా పూర్తిస్థాయి దుస్తులు ధరిస్తే మాత్రం అన్ని బాగానే ఉన్నాయి మీరు అర్హులు కాదు అని చెబుతూ ఉండడం చూస్తుంటే రాజంపేటలో జరుగుతున్న వికలాంగుల వెరిఫికేషన్ కార్యక్రమంలో సదరు వైద్యుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ మధ్యాహ్నం పైన అపాయింట్మెంట్ తీసుకున్న వారు సారు వారి సమయానికి అంటే 12 గంటల లోపు రాలేకపోతే మాత్రం వారు ఇక అనర్హులే. మరి ఆ సారు మనసులో ఏముందో తెలియదు కానీ ఆయన వికలాంగుల పరిశీలించకుండానే కేవలం వారి సర్టిఫికెట్లను వారి వేషధారణ ను వారి నడవడికను చూసి ఉండాలో, ఊడ గొట్టాలో అని నిర్ణయిస్తున్నారంటే రాజంపేటలో జరుగుతున్న పరిస్థితిని ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికైనా వికలాంగులను పరిశీలిస్తున్న వైద్యులు కొంచెం సమయం ఎక్కువ తీసుకొని అయినా అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని పలువురు వేడుకుంటున్నారు.

# కస్తూరిబా విద్యార్థినులు భద్రమేనా?

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**

ఎక్కడ చూసినా సాధారణంగా కస్తూరిబా పాఠశాలల గేట్లు ఎప్పుడూ మూసే ఉంటాయి. పిల్లల తల్లిదండ్రులు వెళ్లినా అనుమతి తీసుకునే గేటు దాటాలి. కానీ ఓబులవారిపల్లె మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మాత్రంగేట్లు మూస్తే గాలి రాదేమో అన్నంతగా రాత్రింబవళ్లు తెరిచే ఉంటాయి. గేట్లు వేయడం అనేది భద్రతా చర్యల్లో మొట్టమొదటి మెట్టనే కనీస జ్ఞానం లేకుండా పోతే ఎలాగని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి సిబ్బంది కేవలం వాళ్ల బతుకుదెరువు కోసం ఉద్యోగాలు చేస్తున్నారు తప్ప బాలికల బాధ్యతను గుర్తించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీడియాను సైతం లోనికి రానివ్వద్దని ఈ మధ్య కాలంలో కలెక్టర్ చాలా గట్టిగా చెప్పారు. ఆయన హెచ్చరికలు తెరిచిన గేట్ల గుండా గాలికి అప్పుడే కొట్టుకుపోయినట్లున్నాయి. గోడే లేకపోవడం, గోడ పెట్టి గేట్లు పెట్టకపోవడం, గేట్లు పెట్టి మూయకపోవడం, మూసినా గొళ్లెం పెట్టకపోవడం, గొళ్లెం పెట్టినా వాచ్మెన్ లేకపోవడం లాంటి వాటి మధ్య ఎంత తేడా ఉంటుందో తెలుసుకుంటే గేటు వేయడానికి ఎంత ప్రాధాన్యత ఉందో అర్థమవుతుంది.

**ఎవరికి మినహాయింపు లేదు,,పాత్రికేయులకు కూడా,,,,**

అన్నమయ్య జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో గతం లో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని పాఠశాలలోకి మగ వారికి అనుమతి లేదనీ,పాత్రికేయులకు కూడా అనుమతి ఇవ్వ వద్దని ఆదేశాలు జారీ చేశారు.విద్యార్థుల భద్రత దృష్ట్యా ఆయన తీసుకున్న నిర్ణయం పై అందరు హర్షం వ్యక్తం చేశారు.అయితే అదే నిర్ణయం వలన ఇంక మనల్ని ఎవరు పట్టించుకోరు అని కస్తూరిబా గాంధీ పాఠశాల ఇబ్బందికి ధైర్యం వచ్చి ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే ఓబులవారిపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాలలో 24 గంటలు నిబంధనలకు విరుద్ధంగా, కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కి గేట్లు బార్ల తెరిచి ఉంచడమే. మరి కలెక్టర్ గారు విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం వహించిన ఓబుల వారి పల్లి కస్తూరిబా గాంధీ పాఠశాల సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

**24 గంటలు తలుపులు ఉంచడమే,,,**

విద్యార్థులపై ఎన్ని సంఘటనలు జరిగినా, కస్తూరిబా గాంధీ పాఠశాల సిబ్బందికి మాత్రం కొంచెం కూడా భయం భక్తి లేకుండా పోయాయని, కేవలం సిబ్బంది మధ్య ఉన్న గిల్లికజ్జాలు, ఆధిపత్య పోరు తప్ప విద్యార్థుల పరిస్థితిని పట్టించుకోవడంలేదని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటలు విద్యార్థుల భద్రతను గాలికి వదిలేసి డోర్లు బార్ల తెరిచి సిబ్బంది మాత్రం హాయిగా నిద్రపోతున్నారంటే పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అసలు అభం శుభం తెలియని చిన్నారుల భద్రతపై జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్న ఇక్కడ పనిచేసే సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రమాదం పొంచి ఉన్నదని స్పష్టంగా అర్థం అవుతుంది. మరి కలెక్టర్ ఆదేశాలు అటు ఉంచితే జాతీయ రహదారికి అనుకొని ఉన్న పాఠశాల లో పనిచేస్తున్న సిబ్బంది ఏం చేస్తున్నారు, వాచ్మెన్ ఏం చేస్తున్నారో తెలియదు కానీ ఓబులవారిపల్లి కస్తూరిబా పాఠశాలలో మాత్రం ఎటువంటి భద్రత గాని, నిబంధనలో కానీ లేవనేది స్పష్టంగా అర్థం అవుతుంది. మరి ఉన్నతాధికారులు దృష్టి సారించి చిన్నారుల భద్రతపై నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



# బైక్ ర్యాలీ విజయవంతం



**నందలూరు మేజర్‌న్యూస్:** మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం నిర్వహించిన బైక్ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి హిందువుకి వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కార్యకర్తలకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ధన్యవాదాలుతెలుపుతున్నట్లుబిజెపి రాష్ట్ర నాయకులు పోతురాజు మస్తానయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బి బంగ్లా వద్ద నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం నాడు మరాఠా యోధుడు, భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిం చడం జరిగిందని ఇందులో భాగంగా మారమ్మ దేవాలయం నుండి బస్టాండు కూడలి వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పార్టీలకు అతీతంగా హిందువులు ర్యాలీలో పాల్గొని దేశభక్తిని, ఐక్యతను చాటుకున్నారని అన్నారు. ఈ ర్యాలీలోపాల్గొన్న బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కుమార్ ,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ,జనసేన పార్ల మెంటరీ పరిశీలకుడు యల్లటూరు శ్రీనివాసరాజు, బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యుడుపోతుకుంట రమేష్ నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు వెల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ నందలూరు సర్పంచ్‌మోడపోతులరాము,వైఎస్ఆర్‌సీపీ నాయ కులు తదితరులకు, కార్యకర్త లకు ఈసందర్భంగా ధన్యవా దాలు తెలియజేస్తున్నట్లు ఆయన అన్నారు ఈ కార్య క్రమంలో వి హెచ్ పి మండల అధ్యక్షుడు మధు, బిజెపినాయకులు హిమగిరి నాధ్‌యాదవ్, బాలాంజ నేయులు జయ కుమార్ రెడ్డి బిజెపి మం డల అధ్యక్షుడు చుక్క శ్రీనివాసులు, మాజీ బిజెపి మండల అధ్యక్షుడుఆంద్ర శివారెడ్డి, తెలుగుదేశం నాయకులు, గంగాధర్, సురేష్,వెంకటయ్య, కుర్ర మణియాదవ్,వాసుజనసేన తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు రెండు విడతల్లో శిక్షణ కార్యక్రమం

– ఐసీడీఎస్ సీడీపీఓ సుజాత వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మండలంలో జ్ఞానజ్యోతి ట్రైనింగ్ అంగన్వాడి కార్యకర్తలకు ఈనెల 18 నుండి 20 తేదీ వరకు మొదటి విడత,22వ తేదీ 24,25 తేదీల్లో రెండవ విడత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ సుజాత తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు 120 రోజులపాటు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్టు తెలియ జేస్తున్నామన్నారు.ఈ శిక్షణ పూర్తయిన తర్వాత అంగన్వాడీ కార్యకర్తలకు ధ్రువీకరణ పత్రాలను అందించడం జరుగుతుంద న్నారు.అంగన్వాడి సెం టర్లను పటిష్టాత్మకంగా క్రమశిక్షణతో పిల్లలను తీర్చిదిద్దడమే ఈ ట్రైనింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.మదనపల్లి జడ్పీ హైస్కూల్ నందు ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతున్నదని,కె.ఆర్.పి వై.రవీంద్ర రెడ్డి,డి.ఆర్.పి.కే చంద్రకాంత, నరసింహులు,ఏ.రమణమ్మ,కె.విజయ్ కుమార్ శిక్షణ కార్యక్రమంలో భాగస్వాములై నిర్వహిస్తున్నారన్నారు.కార్యకర్తలను ఉద్దేశించి అంగన్వాడి కార్యకర్తలు వారి పరిధిలో ఉన్న పిల్లలను ప్రీస్కూల్ పిపివన్,పిపిటు పుస్తకాల ద్వారా పిల్లలకు స్కూల్ కార్యక్రమాలతో పిల్లలను ఉత్తేజపరిచి వారిని తీర్చి రుద్దాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.



ఈ ట్రైనింగులో వారు నేర్చుకున్నది పిల్లలకు తెలియజేయాలని కమిటీల ద్వారా తల్లులకు తెలియజేయాలని,అంగన్వాడీ కార్యకర్త సేవల్ని బలోపేతం చేయాలని తెలియ జేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రి నారా లోకేష్‌తో చర్చ

**కె.విపల్లి మేజర్‌న్యూస్ :** నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నివేదిక నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (యన్‌టిఎ) ప్రతినిధుల బృందం గౌరవ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌ని ఇటీవల హైదరాబాద్‌లో కలసి, ఉపాధ్యాయుల సమస్యలపై, హై స్కూల్ ప్లస్ పాఠశాలల బలోపేతంపై విద్యా వ్యవస్థకు సంబంధించి వివిధ కీలక అంశాలపై చర్చించి వినతిపత్రాన్ని సమర్పించింది.ముఖ్యంగా పెండింగ్ బిల్లులు పీఆర్సీ ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి.పీఆర్సీ అమలు ఆలస్యం కారణంగా ఇంటిరిమ్ రిలీఫ్ ( ఐఆర్) వెంటనే ప్రకటించాలని. ఇతర పెండింగ్ బిల్లులపై సమీక్ష నిర్వహించి తక్షణ చర్యలు చేపట్టాలని అభ్యర్థించాం. హై స్కూల్ ప్లస్ పాఠశాలల బలోపేతంచేయడం.హై స్కూల్ ప్లస్ పేరును జిల్లా పరిషత్ జూనియర్ కాలేజ్‌గా మార్చి,




ఇంటర్మీడియట్ గ్రూపుల ప్రవేశానికి అనుమతించాలని.శాశ్వత సిబ్బందితో స్టాఫ్ ప్యాటర్న్ ఏర్పాటు చేయాలని.పీజీ టీచర్లను జూనియర్ లెక్చరర్లుగా ప్రమోట్ చేయాలని. ల్యాబొరే టరీలు, స్టూడెంట్ కిట్లు, ఇతర పాఠశాల సదుపాయాలను మరింత మెరుగు పరచాలని కోరడమైనది. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రభుత్వం యూని ఫార్ములు సరఫరా చేయాలని కోరడమైనది. క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల సమయాల సవరణక్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు సాయంత్రం 4:30 లోపు ముగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి. తెలుగుదేశం పార్టీ ఉపాధ్యాయ సంఘంగా ఎన్‌టిఏ అధికారిక గుర్తింపుతెలుగుదేశం పార్టీ అనుబంధ ఉపాధ్యాయ సంఘంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్‌కు అధికారిక గుర్తింపు ఇవ్వాలని అభ్యర్థించాం.ఈ విషయంలో స్పష్టత లేని కారణంగా ఉపాధ్యాయులు గందరగోళానికి గురవుతున్నారని, సమస్య పరిష్కారం చేయాలని కోరడమైనది.గౌరవ మంత్రివర్యులు నారా లోకేష్ ప్రతినిధుల వినతిపత్రాన్ని గమనించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


## సీఎన్‌ఆర్ కాలేజ్‌లో లింక్డ్ ఇన్ సోషల్ నెట్వర్క్ అవగాహన సదస్సు

**పీలేరు మేజర్ న్యూస్ :** స్థానిక సిఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నందు గురువారం చెన్నై ఫేస్ ప్రెప్ కంపెనీ వారు లింక్డ్‌ఇన్ సోషల్ నెట్వర్క్ పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఫేస్ ప్రెప్ కంపెనీ ట్రైనర్ శ్రీ హరి నారాయణ్ 3 సంవత్సరాల విద్యార్థులకు లింక్డ్ ఇన్ పైన ప్రీమియం అకౌంట్ ఎలా క్రియేట్ చేసుకోవాలి. ప్రీమియం అకౌంట్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఎలా విద్యార్థులు నేర్చుకోవాలి..అలాగే, జాబ్ కెరీర్‌కి లింక్డ్ ఇన్ ఎలా దిగడపడుతాది అని ఈ ప్రోగ్రాం ద్వారాతెలియపరిచారు.ఈప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులకు ఉచితంగా 3 నెలల ప్రీమియం అకౌంట్ క్రియేట్ చేసి ఇవ్వడం జరిగినది. మామూలుగా ఒక నెల లింక్డ్ ఇన్ ప్రొఫైల్ ఉపయోగించాలిఅంటే రూ2000/- అవుతాది. అలాంటిది ఫేస్ ప్రెప్ కంపెనీ లింక్డ్ ఇన్ భాగస్వామిగా 3నెలలు అంటేసుమారు రూ6000/- విద్యార్థులకు ఉచిత సబ్ స్క్రిప్షన్ ఇవ్వడం వలన దాదాపు 170 కోర్సులు లింక్డ్ ఇన్ ద్వారా ఉచితంగా నేర్చుకొనే అవకాశం కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత సి విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మంచి ఉద్యోగం సాధించడానికి లింక్డ్ ఇన్ అనేది ప్రథమ స్థానంలో వుంది, ఈ సోషల్ నెట్వర్క్ ద్వారా చాలా మల్టీ నేషనల్ కంపెనీ ల హెచ్ ఆర్ మేనేజర్ లు



అడ్వాన్స్ స్కిల్ ఉన్న విద్యార్థుల కొరకు లింక్డ్ ఇన్ అనేది ఆశ్రయిస్తున్నారు. విద్యార్థులు నేర్చుకొనే ప్రతి స్కిల్‌నీ లింక్డ్ ఇన్ ప్రొఫైల్ లో నమోదు చేసుకోవడం వలనమంచిశాలరీవున్న ఉద్యోగాలు పొందవచ్చుఅని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.లావణ్య స్టాఫ్ అందరూ పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రాయచోటి ఇన్చార్జి తహసిల్దార్ నరసింహా కుమార్



**రాయచోటి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని గురువారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు రాయచోటి ఇన్చార్జి తహసిల్దార్ నరసింహ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు.ఈసందర్భంగామంత్రిమండిపల్లిరాంప్రసాద్ రెడ్డి మాటాడుతూ రాయచోటి పట్టణంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయనకు తెలిపారు.

## నేటి నుండి మిట్స్ కళాశాలలో అశ్వ-2025 టెక్నో కల్చరల్ ఫెస్ట్




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు అశ్వ-2025 జాతీయస్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ ఈ నెల 21 మరియు 22వ తేదీలలో (శుక్ర, శనివారం) రెండురోజులపాటు కళాశాల నందు వివిధ పోటీలను నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఇం దులో జాతీయ స్థాయిలోఇంజనీరింగ్,డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని,వివరాలు కళాశాల అశ్వవెబ్‌సైట్‌డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. అశ్వ2కె.ఇన్ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. మిట్స్ .ఎసీ.ఇన్ నందు పొందుపరిచామన్నారు.ఈ వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ వివరాలు పోటీలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని,ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా సినీ ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అలరిస్తారని,ఈ సారి 22వ తేదీన డిజే టిల్లు హీరోయిన్ నేహాశెట్టి మరియు 21న నేపథ్య గాయకులు సమీరా భరద్వాజ్,దీపు హారిక నారాయణ్ నేపథ్య గాయకులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

## ముఠాకక్షలపై అవగాహన సదస్సు

మేలు కొలుపు కార్యక్రమం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని మాచుపల్లి గ్రామం రేణుక ఎల్లమాంబ గుడి సమీపాన బుధవారం రాత్రి 9 గంటలకు పోలీస్ కళా జాగృతి బృందం మేలుకొలుపు ముఠాకక్షలపై జిల్లా ఎస్పీ ఆదేశాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు సైబర్ క్రైమ్ ఫై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామాల్లో చిన్న చిన్న సమస్యల వల్ల ముఠా కక్షలుగా ఏర్పడి గ్రామాల్లో ప్రజల యొక్క శాంతియుత వాతావరణానికి ఇబ్బందికరంగా ఉంటుందని ప్రజలు కక్షలకు ముఠా తగాదాలకు దూరంగా ఉండాలని చిన్న చిన్న సమస్యలే పెద్దవిగా మారి గ్రామాల మధ్య రాజకీయంగా అవి ఏర్పడి జీవన విధానానికి ఇబ్బందికరంగా మారి పోలీస్ కేసులు కోర్టుల వలన ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనే విషయాలను నాటక రూపంలో ప్రజలకు తెలియజేశారు గ్రామాల్లో ఎలాంటి గొడవలు, కక్షలు లేకుండా శాంతియుత వాతావరణంలో ఉండాలని తెలియజేసి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ బాబు, ఫ్యాక్షన్ జోన్ సిఐ పుల్లయ్య సిద్ధవటం పోలీసులు ఆ ప్రాంత గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు



# బాలికలు ప్రస్తుత సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ పాఠశాల ఖాజీపేట యందు గురువారం నాడు కడప మహిళా పోలీస్ స్టేషన్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ శ్రీ. ఇదురు భాష ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారితో కలిసి విద్యార్థులకి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, బాలలకు సంబంధించిన చట్టాల పైనఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఇదురుబాషా మాట్లాడుతూ పిల్లలు సమాజం పట్ల , సమాజంలో జరుగుతున్న విషయాలపైన అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా మంచి చెడుల గురించి తెలుసుకోవాలని చెడుకు దూరంగా ఉంటూ జీవితంలో అనుకున్న వాటిని సాధించే దిశగా కృషి చేయాలని అలాగే పిల్లలు అందరూ మంచి స్పర్శ చెడు స్పర్శ పట్ల అవగాహన కలిగి ఉండాలనీ అలాగైతేనే తమకు తాము రక్షించుకోగలరని, సత్ప్రవర్తనతో మెలగాలని ఎటువంటి ఆకర్షణలకు , ప్రలోభాలకు గురి కావద్దని అదే విధంగా ఇవ్‌టీజింగ్, పోస్కో యాక్ట్, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ వంటివి తెలియజేశారు. ఖాజీపేట మండల ఏంఈఓ లు నాగ స్వర్ణ లత, సత్య నాగరాజు లు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కౌమార దశలో ఉన్నటు వంటి పిల్లలు ఆకర్షితులు అవుతూ ఉంటారు కాబట్టి జాగ్రత్తగా నడుచుకోవడంతోపాటు సత్ప్రవర్తనతో మెలగాలని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్స్ జి. మహేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు ఉన్నటువంటి పిల్లలకు ప్రత్యేకంగా బాలల న్యాయ చట్టం ఉందని మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 18 సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలందరూ ఈ చట్టం పరిధిలోకి వస్తారని, పిల్లలు తమ సమస్యలను చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098 కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలియచేసారు. అదే విధంగా పిల్లలకు సమస్యలు వచ్చినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అనే విషయంపై పిల్లల తో చెప్పించి వారిని భాగస్వామి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ మరియు ఉపాధ్యాయులు, మీకోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు విష్ణువర్ధన్ పాల్గొనడం జరిగినది.

# అర్హులైన అందరికి ఇంటి స్థలాలు ఇస్తాం



కాశినాయన, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలాలు ఇస్తామని తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పోరు మామిళ్ల కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లో ప్రస్తుతం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తహశీల్దార్ ను కలిసి ఇంటి పట్టాలు మంజూరు చేయమని వినతిపత్రం అందజేశారు.అందుకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిస్తున్న జర్నలిస్టుల కు ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేస్తామన్నారు.దాదాపు 40 మంది జర్నలిస్టులు ఉన్నారని వారికి ప్రభుత్వ పరంగా,యాజమాన్యం ఎలాంటి సాయం లేదని కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక తెలుగుదేశం పార్టీ బద్వేలు నియోజకవర్గ సమ న్వయకర్త రితీష్ రెడ్డి మమ్ములను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు హామి ఇచ్చారని,వారి హామీ మరి యు ప్రభుత్వ నిబంధనల మేరకు మాకు మీరు ఇంటి స్థలాలు మంజూ రు చేసి ఆదుకోవాలని జర్నలిస్టులు కోరారు.అందుకు ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని అందరికి న్యాయం చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఘనంగా టౌన్ బ్యాంక్ డైరెక్టర్ జోలపాళ్యం దేవేంద్ర గృహప్రవేశం

## హాజరైన ఎమ్మెల్యే జహా,టిడిపి నాయకులు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ది మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ జోలపాళ్యం దేవేంద్ర (చిన్ని) నూతన గృహప్రవేశ కార్యక్రమం బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతోపాటు టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,టిడిపి నియోజకవర్గం సమన్వయకర్త మార్పూరి సుధాకర్ నాయుడు,టిడిపి నాయకులు షంషీర్,జంగాల వెంకటరమణ,జంషీర్,జెసిబి మధుసూదన్ రెడ్డి,కమలామర్రి కృష్ణ,ఆర్.ఆర్.వీధి బాబా,రైస్ మిల్ శశి,పసుపులేటి వినోద్ కుమార్ తది తరులు హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యే,టిడిపి నాయకులు దేవేంద్ర కుటుంబ సభ్యులు ఘనస్వాగతం పలికారు.ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ దేవేంద్ర నూతన నివాసం ఎంతో అద్భుతంగా ఉందని కితాబునిచ్చారు.తెలుగుదేశం పార్టీలో ఎంతో నిబద్ధతతో పనిచేసే వ్యక్తి దేవేంద్ర అన్నారు. చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం,అందరినీ ఆప్యాయంగా పిలిచే గుణం ఆయన సొంతమన్నారు.ఆ భగవంతుడి కృపాకటాక్షాలతో దేవేంద్ర కుటుంబం అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం దేవేంద్ర మాట్లాడుతూ తన ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే జహా,టిడిపి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం అందరూ కలిసి విందు భోజనం చేశారు.

# కంటి సమస్యలు పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

## మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్



వేంపల్లె, మేజర్ న్యూస్: కంటి చూపు అనేది ప్రతి ఒక్కరికి ముఖ్యమని కాబట్టి కంటి సమస్యల పట్ల విద్యార్థులు కూడ జాగ్రత్తగా వహించాలని మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పులివెందుల రోడ్డులోని ఎపి ఉర్దూ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు కంటి వెలుగు పథకం కింద కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈనేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అంధత్వ నివారణ చర్యల్లో భాగంగానే కంటి వెలుగు పథకం కింద కంటి పరీక్షలను చేపట్టుతున్నట్లు చెప్పారు. మనిషికి కళ్ళు అనేవి లేకపోతే జీవితం అంతా అంధకారమే అన్నారు. కంటికి సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుతం తినే తిండి ద్వారా, సెల్ ఫోన్ ద్వారా కంటి చూపులో సమస్యలు ఎక్కువగా వస్తున్నట్లు చెప్పారు. కంటి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదని చెప్పారు. కావున ప్రజలందరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్వీ జయరామిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, రజనీకాంత్ రెడ్డి, రామగంగిరెడ్డి, మహమ్మద్, మడక శ్రీనివాసులు, వేమా కుమార్, డక్కా రమేష్, గోగుల మల్లికార్జున, ఎద్దుల కొండ్రాయుడు, పివి రమణ, రామకృష్ణారెడ్డి, డాక్టర్. కరీముల్లా జబిబుల్లాలతో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క స్వైర విహారం : ఇద్దరు చిన్నారులపై దాడి

## : పలుమార్లు అధికారులకు తెలియపరిచిన స్పందచడం లేదని ఆరోపణ



కలసపాడు, మేజర్‌న్యూస్:కలసపాడు మండలంలో రామాపురంలో పిచ్చి కుక్క దాడిలో 2 చిన్నారులకు గాయాలైన ఘటన కలసపాడు మండలం ఎగువ రామాపురం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఓ పిచ్చి కుక్క విధులు వెంట తిరుగుతు నడచుకుంటూ వెళ్తున్న చిన్న పిల్లల పై వెంట పడి దాడి చేసింది. ఈ దాడిలో రామాపురంలో నివాసం ఉంటున్న మహ బూబ్ భాష కుమార్తె, మనహ అఫ్రీనా ఒక సంవత్సరం 5 నెలల పాపకు, అలాగే వనిపెంట గ్రామానికి చెందిన ఆయన్ 3 సంవత్సరాల అబ్బాయి తన అవ్వగారి గ్రామమైన ఎగువ రామాపురంకి గురువారం రావడం జరిగింది. వచ్చిన రోజే ఈ సంఘటన జరగడం త్రీవ ఆందోళన చెందుతున్నారు. వీరికి కలస పాడు ఆరోగ్య కేంద్రంకు తీసుకొని వెళ్ళగా సకాలములో వైద్యులు స్పందించడం జరిగింది. స్థానికులు కర్రలతో పిచ్చి కుక్కను కొట్టి హతమార్చారు. ఈ కుక్క మరో రెండు కుక్కలను కరిచిందని స్థానికులు తెలిపారు. ఆ రెండు కుక్కలతో కూడా ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ మధ్యకాలంలో ఎగువ రామాపురం గ్రామానికి చెందిన 30 సంవత్సరాల యువకునికి కుక్క కరిస్తే సుమారు 10కుట్ల వరకు పడినవి అంటే అర్థం చేసుకోవచ్చు . పలుమార్లు స్థానికులు సంబంధిత అధికారులకు తెలియచేసిన అధికారులు స్పందించడం లేదునని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించలని కుక్కకాటు భాదితులు , గ్రామస్తులు, కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలలో రెండవ స్థానంలో సిల్వర్ మెడల్ సాధించిన మంచాల సుధాకర్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: మంగళగిరిలో ఫిబ్రవరి రెండో తేదీన ఆరవ బెటాలియన్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలలో కడప జిల్లా జమ్మలమడుగు పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన మంచాల సుధాకర్ (డేవిడ్) 400 మీటర్స్ పోటీలలో పాల్గొని రెండవ స్థాయిలో గెలిచి సిల్వర్ మెడల్ సాధించారు. మంచాల సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మరియు యువత చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా మంచి నైపుణ్యం సాధించాలని, యువతకు పిలుపునిచ్చారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి సిల్వర్ మెడల్ సాధించడం ఆనందంగా ఉందని చెప్పారు. కడప జిల్లా వైయస్సార్ స్పోర్ట్స్ కళాశాలలో కళాశాల ఆఫీసర్ నిరంజన్ రెడ్డి మంచాల సుధాకర్ ని సిల్వర్ మెడల్ ఇచ్చి, సర్టిఫికెట్ ఇచ్చి సత్కరించారు. ఈసారి గోల్డ్ మెడల్ సాధించి కడప జిల్లాకు మరియు జమ్మలమడుగు పేరు ప్రతిష్టలు తేవాలని కాలనీ ప్రజలు, మిత్రులు గ్రామస్తులు ఆయనను అభినందించారు.

# పి-4 సర్వేకు ప్రజలు సహకరించాలి :ఎంపిడిఓ



చెన్నూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిరుపేదలను గుర్తించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న పి4 సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ ప్రజలు భాగస్వామ్యం (పి4) మోడల్ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందిన యాప్ ద్వారా పి-4 సర్వే నేటి నుంచి మార్చి 2వ తేదీ వరకు ఆయా గ్రామ సచివాలయ సిబ్బందితో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో అత్యంత వెనక బడిన 20 శాతం మందినీ గుర్తించి వారికి మెరుగైన సహాయం చేయుట కోసం జరుగుతుందన్నారు.ఈ సర్వే సకాలంలో పూర్తి చేసేందుకు సచివాలయ సిబ్బందికి మండల ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది ఆయన కోరారు.

# శిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు

### అన్నదాన కార్యక్రమం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో మాఘ మాస గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాజ్యసభ సభ్యులు రామచంద్ర రావుని కలిసిన ధ్రువకుమార్



పులివెందుల, మేజర్‌న్యూస్ : కెవిపి రామచంద్రరావుని పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని పార్టీ విషయాలను ధ్రువకుమార్ రెడ్డిని అడిగి ఆయన తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెసును బలోపేతం చేయాలని ధ్రువ కుమార్ రెడ్డికి తెలిపారు.

# ఎల్ఐసి లో నూతన నియామకాలు చేపట్టాల్సిందే

### దేశవ్యాప్త ఒక్క గంట ఎల్ఐసి సిబ్బంది సమ్మె జయప్రదం




కడప సిటీ, మేజర్‌న్యూస్ : ఎల్ఐసిలో గత ఏడేండ్లలో 15 వేల మంది ఉద్యోగులు తగ్గిందని, సంస్థ కోసం పాలసీదారుల కోసం తక్షణం నూతన నియామకాలు చేపట్టాల్సిందేనని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప లిడివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఒక గంట దేశవ్యాప్త సమ్మెలి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఇన్సూరెన్స్ రంగం రూపురేఖలు మారిపోతున్న దశలో, నూతన తరం పాలసీదారుల ఆకాంక్షల మేరకు పనిచేయాలంటే ఉన్నత విద్యావంతులైన, హైటెక్ పరిజ్ఞానం ఉన్న యువత నూతన ఉద్యోగులుగా నియమించుకోవాల్సిన అవసరం ఎల్ఐసికి ఉందని అన్నారు. జవాబుదారీతనం లేని ఔట్సోర్సింగ్ స్థానంలో రెగ్యులర్ నియామకాలే పరిష్కారమన్నారు. యూపీఎస్సీ తరహాలో ప్రతి ఏటా ఎల్ఐసి లో అవసరమైన మేరకు నియామకాలు చేపట్టాలన్నారు. ఈ ఒక్క గంట సమ్మె కార్యక్రమంలో యూనియన్ల నాయకులు అక్బర్ బాషా, వసుప్రద, లక్ష్మీకాంతమ్మ, మహేశ్వర్ రెడ్డి, అయ్యవారు రెడ్డి, వారిజాతమ్మ, రాజు, పర్వీన్, రత్నకిషోర్, కుమార్, రఘు, అప్పయ్య, పద్మజ, లీలాలక్ష్మి, జయచంద్ర, సాదక్, చిన్నయ్య, గౌస్, మాలతి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం

### పులివెందుల ఉప ఎన్నిక , మున్సిపాలిటీ అభివృద్ధి గురించి బీటెక్ రవి మాట్లాడడం విడ్డూరం
### జగన్మోహన్ రెడ్డి ,అవినాష్ రెడ్డి మీద గెలిస్తే రాజకీయ సన్యాసం - 23వ వార్డు పులివెందుల జడ్పిటిసి ఖాళీగా ఉన్నాయి పోటీ చేసి గెలువు
### బీటెక్ రవి పై మండిపడ్డ వైకాపా నాయకులు



పులివెందుల, మేజర్‌న్యూస్: తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, పులివెందులలో జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి మీద గెలిచే దమ్ము బీటెక్ రవి మీకు ఉందా అని, అభివృద్ధి అంటే ఏమిటో నీకు తెలుసా అని, పేకాట ఆడడం తప్ప నీకు ఏమి తెలుసు అని, పులివెందులలో 23వ వార్డు పులివెందుల జడ్పిటిసికి సంబంధించి ఖాళీగా ఉన్నాయని వాటిని గెలిచి చూడాలని, వైయస్ జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డిల మీద గెలిస్తే రాజకీయ సన్యాసం చేస్తామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, జడ్పిటిసి కోగటం భయపురెడ్డి, మండల కన్వీనర్ నాగేల్ల సాంబశివరెడ్డి, నూర్ భాషా రాష్ట్ర సంఘ అధ్యక్షుడు రసూల్, సింహాద్రిపురం ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి, తొండూరు వైకాపా నాయకులు రవీంద్రారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, అంబక పల్లె బాబు రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లె కిషోర్‌లు అన్నారు. గురువారం జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందులలో చివరగా ఆగిన అభివృద్ధిని కొనసాగించే ఆలోచన లేదు కానీ ప్రతిసారి పులివెందుల ఉపఎన్నిక గురించి మాట్లాడటం నీ దురాశకు నిదర్శనం అన్నారు. పులివెందుల ప్రజలే కాదు చుట్టుపక్కల జిల్లాల ప్రజలు కూడా పులివెందులను చూసి బాహుగొప్పగా కితాబు ఇస్తున్న కూడా నీ స్వార్థ రాజకీయాల కోసం పులివెందుల ప్రతిష్టను దిగాచార్చేలా నీచంగా వ్యవహరిస్తున్నావు అని బీటెక్ రవి పై మండిపడ్డారు. పదే పదే పులివెందుల నీళ్లు గురించి మాట్లాడుతున్న నువ్వు పులివెందులలో ఎక్కడ నీళ్లు రాలేదో చెప్పాలని త్రాగునీటి వ్యవస్థ అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, మోటార్‌లు పైప్‌లు మరమ్మత్తులు చేస్తూ మళ్లీ ప్రజలకు నీరు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. పులివెందులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పురపాలక సాధారణ నిధులు, ఆర్థిక సంఘం నిధులు తప్ప ఒక్క రూపాయి ప్రభుత్వం నుంచి విడుదల చేయించిన పాపాన మీరు పోలేదు అని వారు అన్నారు. నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతూ పులివెందులను భ్రష్టు పట్టించడం నీకు ఆనవాయితీగా మారిందన్నారు. ఇక పదే పదే నువ్వు చెప్తున్న మేఘ సంస్థ ప్రాజెక్ట్ కూడా జగన్ హయాంలో పురుడు పోసుకొని 85 శాతం పనులు పూర్తిచేసుకోగా మిగిలిన పనులకు నిధులు కూడా జగన్ మోహన్ రెడ్డి చివర్లో విడుదల చేసిన నిధులే క్యారీ ఫార్వార్డ్ చేసి దానిని కూడా మీ గొప్పగా చెప్పుకోవడం సిగ్గు చేటుఅన్నారు. ఒకవేళనిజంగా ఉపఎన్నిక వస్తే నువ్వు నీ అనుచరుల ఆగడాలతో నీకు టికెట్ ఇస్తారో ఇవ్వరో ఆలోచించుకో, నీ ఆగడాలు చూడలేక పులివెందుల ప్రజలు నిన్ను ఛీ కొడుతున్నారు అన్నారు. కనీసం డిపాజిట్ కాదు కదా, డిపాజిట్‌లో సగభాగం అయినా రాకుండా ప్రజలే నీకు బుద్ధి చెప్పాలని గట్టిగా నిర్ణయించుకున్నారు అని వారు అన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసు లోచేయని తప్పుకు అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి, దేవి రెడ్డి శంకర్ రెడ్డి , భారత చట్టాలకు న్యాయవ్యవస్థకు సహకరిస్తూ ఉన్న కేవలం నీ రాజకీయ ఉనికి కోసమే వివేకానంద రెడ్డి హత్య కేసు గురించి ఎక్కువగా ఫోకస్ చేసి మాట్లాడుతున్నావ్ అన్నారు. ఎందుకంటే ఆ సబ్జెక్ట్ లేకుంటే నీకు నీ పార్టీలో, రాష్ట్రంలో ఎక్కడ గుర్తింపు ఉండదు అన్నారు. స్వయంగా నువ్వే శంకర్ రెడ్డి నాకు వ్యక్తిగత శత్రువు అని చెప్పుకొనే నువ్వే ఆయన మీద కోపంతో అధికారాన్ని అహాన్ని అడ్డుపెట్టుకొని డాక్టర్ వృత్తిలో ఉన్న 33 ఏళ్ళ వయస్సు గల ఆయన కొడుకును కూడా ఇరికించాలని చూస్తున్నావు అన్నారు. ఎప్పుడో జైల్‌లో జరిగిన సంఘటన అంటూ ఒకసారి 20 కోట్ల డబ్బుతో బ్యారక్‌లోకి వెళ్లినట్లు మరోసారి బెదిరించినట్లు ఇలా ఎలా పడితే అలా స్క్రిప్ట్ రాసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నది నువ్వు కాదా అన్నారు. జగన్ మోహన్ రెడ్డిని మాట్లాడే అర్హత నీకు ఉందా అని వారు ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డికి స్వచ్ఛందంగా వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక ఏదో ఒక విధంగా బురద జల్లి ప్రజల దృష్టిని మరల్చాలనే దుర్బుద్ధితో డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారు మీరు కాదా అన్నారు. పులివెందుల ప్రజలది, వైఎస్ కుటుం బానిది ఎన్నో తరాల నుంచి వస్తున్న అవినాభావ సంబంధమన్నారు. ఈ ఓట్లతో మెజార్టీలతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి మంచి చేసే కుటుంబం వైయస్ కుటుంబమన్నారు. ఇప్పటికీ వైఎస్ జగన్, అవినాష్ రెడ్డి ఆగిన అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు జెడ్పీ నిధులతో ఇప్పటికీ ప్రజల అవసరాలు తీర్చుతూనే ఉన్నారు నీకు కనిపించలేదా అన్నారు. ముఖ్యమంత్రిని కలవడానికి నీకే ఎవ్వరో ఒక్కరి సహాయం కావాలి అలాంటిది నువ్వు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. అసలు జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే అర్హత నీకు ఉందా అని వారు మండిపడ్డారు. ఎవ్వరైనా నా సొంత నియోజకవర్గం అని గొప్పలు చెప్పుకుంటారు కానీ నీ పదవి పిచ్చితో పదే పదే పులివెందుల ప్రతిష్టను దిగజార్చే నువ్వు ఈ సారి డిపాజిట్ కూడా రాకుండా గల్లంతు అవ్వడం ఖాయమన్నారు. ఇప్పటికైనా అధికారం ఉంది కదా అని అహంకారంతో దుర్మార్గపు రాజకీయాలు మానుకొని అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దశరథ రామిరెడ్డి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# మీ పిల్లలను మీరు కూడా ఒకసారి గమనిస్తూ ఉండండి

### రేడియన్స్ హై స్కూల్ కరస్పాండెంట్ ఎం దస్తగిరి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: మీ బిడ్డలను మీరు కూడా అప్పుడప్పుడు గమనిస్తూ ఉండాలి అని రేడియన్స్ హై స్కూల్ కరస్పాండెంట్ ఎం దస్తగిరి కోరారు. గురువారం రేడియన్స్ హై స్కూల్లో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో కరస్పాండెంట్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు సెల్ ఫోన్లు ఎక్కువగా వాడడం వలన వారు చదువుతోపాటు ప్రవర్తనలో కూడా మార్పులు ఉన్నాయని అన్నారు తల్లిదండ్రులు విద్యార్థులను మేలుకొలిపే విధంగా ప్రవర్తించాలన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు సపోర్టుగా ఉంటే మీ బిడ్డలను మంచి నడవడిక కలిగిన విధంగా తీర్చేదిద్దే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. పిల్లలు బైక్ డ్రైవింగ్ చేయడం చాలా ప్రమాదమని తెలిపారు. చిన్న వయసులో బైక్ డ్రైవింగ్ చేయడం ప్రమాదమని హెచ్చరించారు పేరెంట్స్ కూడా అనేక విధాలుగా పిల్లలను గమనిస్తూ ఉపాధ్యాయులను సపోర్టు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును మంచి పునాది వేసే దిశగా వారి జీవితాలను మలుచుదామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు హెడ్మాస్టర్ అర్షద్ జహాన్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కడప జిల్లాకు వచ్చిన సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కార్యాలయం నందు రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పేడపూడి విజయ్ కుమార్, రాష్ట్ర డైరెక్టర్ కమలమ్మ లను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగినది మాలల అభివృద్ధి కొరకు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఎస్సీ కార్పొరేషన్ రుణాలు నిజమైన పేదవారికి అవకాశం కల్పించాలని కోరడమైనది. అందుకు వారు సానుకూలంగా స్పందించి ప్రతి పేదవాడికి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగినది. అలాగే ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్యను మండలాల వారిగా కనీసం మండలానికి 100 రుణాలు మంజూరు చేయించాలని కోరడమైనది వారుసానుకూలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జేస్తాది భాస్కర్. పోరుమామిళ్ల మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్. మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాయలసీమ అధ్యక్షులు జేవి రమణ. హ్యూమన్ రైట్స్ సభ్యులు జి శ్రీనివాసులు. మానవ హక్కుల సంఘం అధ్యక్షులు రాజ నాగ దాసరి విజయ్ దళిత సంఘం నాయకులు పాల్గొనడం జరిగినది.

# ఓలంపియాడ్ లో నలంద విద్యార్థుల ప్రభంజనం



పులివెందుల, మేజర్‌న్యూస్ : జాతీయ స్థాయి లో ఇంగ్లీషు ఓలంపియాడ్లో పులివెందుల నలంద పాఠశాల విద్యార్థులు 17మంది బంగారు పథకాలు సాధించారాని కరెస్పాండెంట్ బి. సోమేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓలంపియాడ్ పరీక్షలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన పెంపొందించుకుంటారని ప్రిన్సిపాల్ బి. వెంకటస్వామి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. విజిత. హెడమాస్టర్ ఇ. సర్వేశ్వర్ రెడ్డి. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలను పరిష్కరించండి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : నగర పంచాయతీ పరిధిలోని ఒకటో వార్డు లోని ప్రకాష్ నగర్ లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని గురువారం మున్సిపల్ కమిషనర్ ను వార్డ్ కౌన్సిలర్ మోపూరు తెరిసా కలిసి వినతి పత్రం ఇచ్చారు. వారికి రోడ్డు సమస్య, నీటిపైపు లైన్ సమస్య .కరెంటు లైన్ల సమస్య, కమ్యూనిటీ హాల్ మరమ్మత సమస్యలు ఉన్నాయని కొన్ని నెలలుగా అర్జీలు ఇచ్చినప్పటికీ నిమ్మకు నీలెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని సమస్య పరిష్కారం దిశగా అడుగు వేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలీ, వైఎస్ఆర్సిపి జిల్లా పార్లమెంటరీ ఎస్సీ నాయకులు వర్రా డేవిడ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షల పట్ల ఆసక్తి కలిగించడానికి అవగాహన కార్యక్రమం

### ప్రభుత్వ హెూమియోపతి వైద్యులు షాకీర్ హుస్సేన్



కమలాపురం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు పరీక్షల పట్ల భయం ఉండకూడదని, భయం ఉంటే టెన్షన్ వస్తుందని, టెన్షన్ లో చదివి అవి కూడా మర్చిపోతారని ప్రభుత్వ హెూమియోపతి వైద్యులు షాకీర్ హుస్సేన్ అన్నారు. గురువారం కమలాపురం లోని గురుకుల పాఠశాలలో హెూమియోపతి వైద్యులు విద్యార్థులకు పరీక్షలు పట్ల భయం పోగొట్టడానికి, పరీక్షల పట్ల ఆసక్తి కలిగించడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరము విద్యార్థులకు పరీక్షల పట్ల భయం పోయేదానికి, చదివిన విషయాలు గుర్తుండే దానికి హెూమియోపతి వైద్యంలో మందులు ఉన్నాయని ప్రతి ఒక విద్యార్థి చదువు పట్ల ఆసక్తి పెంచుకొని పరీక్షల పట్ల భయం పోగొట్టుకోవాలని అన్నారు. కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థులకు ధైర్యము కల్పించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు జె ల్సే మియం 200 హెూమియోపతి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు,విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థి ఎంపిక




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: కడపలో ఫిబ్రవరి నెల 16న నిర్వహించినటువంటి జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో జమ్మలమడుగు పట్టణంలోని విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థి ఎస్ నాసిర్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాడని పాఠశాల కరస్పాండెంట్ మా రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు పరిమిల మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు చదువులోనే కాక క్రీడల్లో కూడా మంచి నైపుణ్యం సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. పాఠశాల మేనేజ్మెంట్ ఆనంద్ రెడ్డి, జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థులు రాబోయే రోజుల్లో మరిన్ని క్రీడల్లో పాల్గొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ నాసిర్‌కు అభినందనా కార్యక్రమం నిర్వహించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి పిఈటి సంజీవ్, షాహిన, ఉపాధ్యాయ బృందం, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హైస్కూల్ ప్లస్ పాఠశాలలను కొనసాగించాలి



వేంపల్లె, మేజర్ న్యూస్:కూటమి ప్రభుత్వం జిల్లా పరిషత్ ప్లస్ పాఠశాలలను కొనసాగించాలని మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ని పిజిటిలు కలిసి వినతిపత్రం అందజేశారు. గురువారం వేంపల్లెకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డిని పిజిటిలు కలిసి సమస్యలను విన్నవించారు. జిల్లాలోని 292 హైస్కూల్ ప్లస్ 1752 మంది పిజిటి ఉపాధ్యాయులు పని చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ దృష్టికి చెప్పారు. బాలిక విద్యను కొనసాగించేందుకు ప్లస్ హైస్కూల్ రద్దు చేయరాదని తెలిపారు. జిల్లా పరిషత్ మెనేజ్ మెంట్ పాఠశాలలో పని చేస్తున్న 150000 మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్ కల్పించాలని పిజిటి రాష్ట్ర కన్వీనర్ చెరుకూరి శ్రీనువాసులు కోరారు. 25 సంవత్సరాల నుండి పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు రాలేదని చెప్పారు. ఖాళీ ఉన్న పోస్టులకు ప్రమోషన్లు ఇచ్చి ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో పిజిటి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

# మొదలైన బీఈడీ పరీక్షలు

### తనిఖీ చేసిన వైవియు రిజిస్ట్రార్, సీఈ



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలోని బీఈడీ కళాశాలల 1,3 సెమిస్టర్ల పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 15 కేంద్రాల్లో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలను విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య పుత్తా పద్మ, వై.వి.యు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.ఎస్.వి. కృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కడపలో జరుగుతున్న ఎస్వి డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రానికి వారు వచ్చారు. విద్యార్థుల హాల్ టికెట్లను, వసతులను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని 10 కేంద్రాల్లో, అన్నమయ్య జిల్లాలోని ఐదు కేంద్రాలలో తొలి రోజు 4,713 మంది పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఉదయం మొదటి సెమిస్టర్ (సప్లిమెంటరీ),మధ్యాహ్నం 3వ మిస్టర్ వారికి పరీక్షలు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేస్తున్నారని, అలానే ప్రతి కేంద్రానికి అబ్జర్వర్ ను నియమించమన్నారు. వారు కేంద్రాల్లో పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆది



యర్రగుంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోగల చిలమకూరు ప్రభుత్వ ఆసుపత్రిని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. వారికి కావలసిన సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు. రోగులకు ఎప్పుడు వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమతా కుంభ్‌లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ




వేంపల్లె మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని షాద్ నగర్‌లో జరిగిన సమతా కుంభ్ లో చైతన్య పూరిత ప్రదర్శనలో శ్రీచైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపినట్లు అ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి చెప్పారు. గురువారం పాఠశాల అవరణంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి అభినందించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో ఈ నెల 9 నుండి 19 తేది వరకు జరిగిన సమతా కుంభ్-2025 మహెూత్సవంలో జరిగిన సంస్కృత కళారంగంలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు హజరైనారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శన ఒక అద్భుత ఘట్టంగా నిలిచిందని చెప్పారు. ఈ ఉత్సవాన్ని సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్స్, జీయర్ ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించినట్లు చెప్పారు. ఈ మహెూత్సవంలో 3000 మంది విద్యార్థులు మహాబృంద నాట్యం ప్రదర్శనలో హజరు కాగా వాటిలో తమ పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు కూడ హజరైనారని చెప్పారు. సాంస్కృతిక రంగంలో కొత్త మైలురాయిని చేరుకోవడమే కాకుండా, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత, కృషి, సమూహ భావనకు గుర్తింపు వచ్చిందని తెలిపారు. సమతా కుంభ్-2025 మహెూత్సవ సాంస్కృతిక కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థులు హజరైనందుకు సంతోషంగా ఉందన్నారు.

# ప్రజలు పి 4 సర్వేనులను సద్వినియోగం చేసుకోవాలి

### మైదుకూరు ఎంపీడీఓ

మైదుకూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 సర్వే ను (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్)లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మైదుకూరు ఎంపీడీఓ కోరారు. నిరుపేదలైన ప్రజలకు, సంఘంలో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక మరియు మౌలిక సదుపాయములు కల్పించుట దీని యొక్క ముఖ్యఉద్దేశ్యమన్నారు. ప్రస్తుతము ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని యధాతథంగా ఉంటాయని, కావున ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా సచివాలయ సిబ్బంది మీ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ మీయొక్క సమాచారాన్ని ఇవ్వవలసిందిగా జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో తెలిపారు. కావున మైదుకూరు మండలంలోని ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.


# భక్తుల కొంగు బంగారం పొలతల మల్లి కార్జునుడు



**మహాశివరాత్రికి చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు.**

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్న ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి**

కడప సిటీ, మేజర్‌న్యూస్ : రాయలసీమ జిల్లాలలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన క్షేత్రం పొలతల కడప జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో పొలతల క్షేత్రం ముఖ్యమైనది. కార్తీక మాసం మాఘమాసంలో నిత్యం భక్తులతో కిటకిటలాడుతుంటుంది. మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 24వ తేదీ నుంచి మూడురోజుల పాటు పార్వతి సమేత మల్లికార్జునస్వామిని భక్తులు విశేషంగా దర్శించుకుంటారు. భక్తుల శివ నామస్మరణతో పొలతల క్షేత్రం మార్మోగనుంది. పెండ్లిమరి మండల పరిధిలోని గంగనపల్లె పంచాయతీ శేషాచల పర్వత శ్రేణుల్లోని పాలకొండల్లో మల్లికార్జునస్వామి కొలువై ఉన్నాడు. స్వామివారు భక్తుల కోరికలు తీరుస్తూ కొంగుబంగారంలా విరాజిల్లుతున్నాడు. ప్రతి ఏడాది మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర నలుమూల నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి, అమ్మవార్లతో పాటు అక్కదేవతలు, బండెన్న స్వామిని దర్శించుకుంటారు. పొలతల క్షేత్రం ప్రత్యేకత ఏమిటంటే ఎక్కడా లేని విధంగా పార్వతీ సమేత మల్లికార్జునుడితో పాటు అక్కదేవతలు, బండెన్న, వినాయక, సుబ్రమణ్యస్వాములు ఇక్కడ పూజలందుకుంటారు.





### పొలతలకు చేరే మార్గం.

పొలతల ఆలయానికి వెళ్లేందుకు ప్రతి సోమవారం కడప ఆర్టీసీ బస్టాండు నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతారు. కడప నుంచి రాయచోటి రోడ్డులోని మూలవంక మీదుగా రోడ్డు మార్గన 22 కిలోమీటర్ల దూరం ప్రయాణించి పొలతల చేరుకోవచ్చు. పులివెందుల వైపు నుంచి వచ్చేవారు కడప-పులివెందుల రోడ్డులోని వెల్లటూరు గ్రామం వద్ద ఆర్చీ వద్ద నుంచి తిప్పిరెడ్డిపల్లె మీదుగా ఈ క్షేత్రం చేరుకోవచ్చు. గతంలో రోడ్డు సరిగా ఉండేది కాదు ఇప్పుడు తారు రోడ్డు వేశారు మధ్యలో కొంత వరకు ఘాట్ రోడ్డు ఉంది లారీలు బస్సులు ఆటోలు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కడప, పులివెందుల, రాయచోటి, ప్రొద్దుటూరు, కదిరి ప్రాంతాల నుంచి దాదాపు 300 ప్రత్యేక బస్సులను ఆర్టీసీ వారు నడుపుతారు.

### పొలతల స్థల పురాణం

లోక కల్యాణార్థం శివపార్వతులు ఆకాశ మార్గాన సంచరిస్తూ పొలతల క్షేత్రంలో కాలు మోపగా అక్కడ కొంత భూమి కుంచించుకుపోయింది. ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో కాలు మోపగా అక్కడ ఓంకార శబ్దంతో గంధ శిలలు ప్రత్యక్షమయ్యాయని చెబుతారు. ఈ శిలలు చాలా కఠినంగా పులి తల మాదిరిగా ఉండడంతో మొదట పులితలగా ప్రసిద్ధి చెంది, కాలక్రమేణా పొలతలగా మారింది.

### ఇక్కడి విశేషం

సీతమ్మ రాకను అన్వేషిస్తూ రామలక్ష్మణులు పొలతల క్షేత్రానికి చేరుకున్నారు. కోనేటిలో స్నానమాచరించి శివుడిని దర్శించి పునీతులయ్యారని పురాణాలు చెబుతున్నాయి. ఆ తరువాత కాలంలో పాండవులు తమ వనవాస కాలంలో అర్జునుడు కంద మూలాలు, మల్లెలతో పూజించినందున మల్లికార్జునుడుగా మారారని పురాణ ఇతిహాసం. ప్రముఖ శైవ క్షేత్రం పొలతలలో ప్రాచీన యుగానికి చెందిన మూడు శిలా శాసనాలు బయటపడ్డాయి ఇవి క్రీస్తు శకం 16వ శతాబ్దానికి చెందినవిగా పురావస్తు శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు ఆలయాల పునరుద్ధరణ పనులు చేస్తుండగా ఇవి బయటపడినట్లు తెలిపారు తాళప్రత్త గ్రంథ పరిశోధకులు ముని కుమార్ రెడ్డి కొలతల సందర్శించి శిలా శాసనాలను పరిశీలించారు ఈ శాసనాలు పరిశోధనకు మైసూరు లోని భారత పురావస్తు శాఖ ఏపిగ్రఫీ డైరెక్టర్ ఆచార్య మునిరత్నం రెడ్డి పంపినారు. ఈ శాసన ఆధారాలు సమగ్ర అధ్యయన అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆలయ అధికారులు తెలిపారు.

### అక్కదేవతల చరిత్ర

ఈ క్షేత్రంలో ఏడుగురు అక్కదేవతలు పెద్దవార మలమ్మ, చిన్నవార మల్లమ్మ, నాగమునెమ్మ, దేవకన్యక, మల్లమ్మ, సూర్యగన్యక, చంద్ర కన్యక, వారి అన్న పులి బండెన్న నిత్యం స్వామివారికి పూజలు చేస్తుండేవారు. ఇక్కడి కోనేటిలో మహిళలు మునిగి తడి వస్త్రంతో ప్రార్థిస్తే భూత ప్రేత పిశాచాలు దగ్గరకు రావని, సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. అలాగే అక్క దేవతల గుడి వెనుక ఉన్న ఉల్లంజి వృక్షానికి ఊయల కట్టి సంతాన ప్రాప్తి కోసం ప్రార్థిస్తారు. గుడి వెనుక భాగంలో ఉన్న బావిలో నీరు తాగితే రోగ గ్రస్తులకు ఆరోగ్యం సిద్ధిస్తుందనే నానుడి ఉంది.

### పులి బండెన్న

రాక్షస జన్ముడు పులి బండెన్న స్వామి అక్కదేవతల గుడి వెనుక వైపు కొలువై ఉన్నాడు. విశేషమేమంటే ఇక్కడ జంతుబలులు ఇస్తుంటారు. కేవలం స్వామి సమీపంలోనే వండుకుని తినాలి. ఇక్కడ నుంచి బయటికి ఏమీ తీసుకుపోకూడదు. కొబ్బరి చిప్పలు, మాంసం అన్నీ అక్కడే తినాలి. బండెన్న ఆలయానికి మహిళలు రావడం నిషేధం.మాంసాన్ని మహిళలు ముట్టుకోకూడదు.

### నిత్యాన్నదాన క్షేత్రం ఓ ప్రత్యేకత

ఆలయానికి దిగువ భాగాన కాశిరెడ్డి నాయన విగ్రహం ప్రతిష్ఠించి నిత్యాన్నదాన సత్రాన్ని నిర్మించి పది సంవత్సరాలుగా భక్తులకు అన్నదానం చేస్తున్నారు. 1960లో కాశిరెడ్డి నాయన ఈ పొలతల క్షేత్రాన్ని దర్శించారని, ఇక్కడ శివునికి ప్రత్యేక పూజలు చేశారని చరిత్రకారులు చెబుతున్నారు. ఒక్క మహాశివరాత్రి రోజునే దాదాపు రెండు లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించడం విశేషం. కళ్యాణం స్వామి వారి ఊరేగింపు. శివరాత్రి పర్వదినాన పార్వతి పార్వతి మల్లికార్జునుడు కళ్యాణం భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుగుతుంది. కళ్యాణం తర్వాత స్వామివారిలో రాత్రి ఊరేగింపు మెరవని కార్యక్రమంలో భక్తుల కోలాటాలు చెక్కభజనలు మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా స్వామివారి మెరువని కార్యక్రమం ఆలయ అధికారులు నిర్వహిస్తున్నారు. చురుగ్గా సాగుతున్న మహాశివరాత్రి ఏర్పాట్లు. మహాశివరాత్రి కొలతలకు లక్షలాదిమంది భక్తులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వస్తున్నారని అంచనా వేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని ఆలయ అధికారులు చెబుతున్నారు ముఖ్యంగా మౌలిక వసతులు త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ ఆలయ అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.

# రైతులు తిరగబడితే పరిస్థితులు మరోరకంగా ఉంటాయి

## ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: దాల్మి యా వారు సహకరించిన రైతులకే అన్యాయం చేస్తున్నారని రైతులు తిరగబడితే పరిస్థితులు మరోరకంగా ఉంటా యని వైసీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి హెచ్చరించారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దాల్మియా పరిశ్రమ నిర్మాణం వలన గ్రామస్తులకు మరియు రైతులకు నష్టం వాటిల్లు తుందన్నారు. దాల్మియా చుట్టుపక్కల ఉన్న పొలాలు వ్యవసాయానికి పనికిరాకుండా దుమ్ము ధూళితో పూ ర్తిగా పంటలను కప్పేస్తుందన్నారు. దుగ్గనపల్లి, నవా బుపేట, చిన్న కొమెర్ల గ్రామాలపై డస్ట్ పడి అనారో గ్యాలకు గురవుతున్నారన్నారు. దాల్మియా వారు బ్లాస్టిం గ్ చేయడం వలన నవాబుపేటలో ఇల్లు కూలిపోయే పరిస్థితి ఉంద న్నారు. దాల్మియా అధికారులు ఉన్నత స్థాయి అధికారులకు తప్పుడు రిపోర్టు అందిస్తూ ఉన్నారన్నారు. ఇరిగేషన్ అధికారులు దాల్మియా నిర్మాణానికి ఇది సరైన ప్లేస్ కాదని రిపోర్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. లోకాయుక్త కూడా ఇక్కడికి వచ్చి సర్వే చేసిందన్నారు. రెవెన్యూ అధి కారులు ముఖ్యంగా ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్లు కూడా తప్పుడు నివేదిక గతంలో ఇచ్చారని లోకాయుక్త చెప్పిందన్నారు. దుగ్గనపల్లి గ్రామంలోని 50 ఎస్సీ కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. సుర క్షిత ప్రాంతాలకు తరలించి వారిని వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడా లన్నారు. రెవెన్యూ అధికారులు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. పరిశ్రమ రావడానికి సహకరించిన రైతులకే నేడు అన్యాయం చేయ డం సరైనది కాదన్నారు. మీడియా వారైనా ఉన్నత స్థాయి అధికా రులకు కళ్ళు కనపడేలాగా వార్తలను ప్రచురింపజేయాలన్నారు. వైఎస్ ఆర్సిపి రైతులకు అండగా ఉండి సంపూర్ణంగా మద్దతు తెలుపుతామ న్నారు. దాల్మియా వారు అహంకారాన్ని వీడి న్యాయబద్ధంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివ గురివి రెడ్డి, నవాబుపేట వైసిపి నాయకుడు భాస్కర్ రెడ్డి, చిన్నకోమల్ల జగన్మోహన్ రెడ్డి, పెద్దముడియం, మైలవరం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్లను కూల్లగొట్టిన రెవెన్యూ అధికారులపై ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆగ్రహం



రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట మండలం ఎన్టీఆర్ నగర్ సమీపంలో రెవిన్యూ అధికారులు కూల్చి వేసిన కట్టడాలను గురువారం జిల్లా వైసీపీ అధ్యక్షుడు,స్థానిక ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పరిశీలించినారు. ఆయన వెంట పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు. ఆయన బాది,తులను పరామర్శించి, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మా ట్లాడుతూ మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా ఆటవిక పాలనలో ఉన్నామా అన్నారు.దౌర్జన్యంగా పేదల ఇండ్లు కూలగొట్టడం అన్యాయం అని,ఇప్పుడు కొత్త సాంస్కృతికి నాంది పలుకుతున్నారన్నారు.నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇండ్లు కూల్చి వేసిన ఘటన జరగలేదన్నారు.ప్రభుత్వం ఏది ఉన్నా రాజంపేట ప్రశాంతంగా ఉండేదన్నారు.అధికారులు పేదల ఇల్లు కూల్చి వారిపైనే కేసులు పెట్టడం అన్యాయమన్నారు.ఎవరికి ఏ అన్యాయం జరిగినా ఓ శాసనసభ్యుడిగా నాపై ఓ బాధ్యత ఉందనీ,విద్యార్థి దశనుంచే పోరాటాలు చేసి పైకి వచ్చిన వాడినని,ఇక నుంచి నాపోరాటం మొదలవుతుందన్నారు. రాజంపేట నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు కానీ, ప్రజలకు కానీ అన్యాయం జరిగితే పోరాటం చేస్తానని, వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు జిల్లా రాష్ట్ర స్థాయి కి తీసుకుపోయేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# రాజకీయ ఉనికి కోసం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ పాట్లు

– ఐదేళ్లుగా గుర్తుకురాని మిర్చి రైతులు ఇప్పుడు గుర్తుకొచ్చారా..? – టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్ ఆరోపణలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి డ్రామాలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,కూటమి పాలనలో రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి పథంలో పయనిస్తోందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.గురువారం నిమ్మన పల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన రాజకీయ ఉనికి కోసం మాజీ సీఎం జగన్ కొత్త నాటకాలకు తెరతీస్తున్నారని విమర్శించారు.గతంలో అక్రమాలకు పాల్పడిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్టు చేస్తే,ఆయనను పరా మర్శించడానికి జైలుకి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో కొంతమంది వైసిపి నాయకులను అక్కడ ఏర్పాటు చేసి సీఎం,సీఎం అని నినాదాలు చేయడం హాస్యాస్పదమన్నారు.అక్కడ ఒక అమ్మాయి ఏడుస్తూ తనకు అమ్మఒడి రాలేదని మామ అని జగన్మోహన్ రెడ్డితో అన్నట్లు నాటకాన్ని రక్తి కట్టించారన్నారు. వాస్తవానికి ఆ అమ్మాయి తల్లిదండ్రులకు ఒక పెట్రోల్ బంకు ఉందని,ఆ అమ్మాయి చదివే పాఠశాల ఫీజు రూ.1.50 లక్షలని ప్రజలకు తెలుసు కోవడంతో ఆ పార్టీ నాయకులు నాలుక కరుచుకున్నారని ఎద్దేవా చేశారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల నిబంధనలను ఉల్లం ఘించి గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి రైతులతో మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తాను ముఖ్యమంత్రిగా పనిచేసిన ఐదేళ్లలో ఏరోజు మిర్చి యార్డుకు వెళ్లలేదని,మిర్చి రైతు లను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఇప్పుడు రైతుల మీద కపటప్రేమచూపిస్తున్నారనివిమర్శించారు. వాస్తవా నికి మిర్చి ధరలు అంతర్జాతీయ వ్యాప్తంగా పడిపో యాయని,దీనిపైఅక్కడఎంపీ లావు కృష్ణదేవరాయలు ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసి విర్చి రైతులను ఆదుకోవాలని కోరారనే విషయాన్ని గుర్తుచేశారు. ఎన్నికల్లో చిత్తుగా ఓడినా మాజీ సీఎం జగన్‌కు బుద్ధి రాలేదని,ఇప్పటికైనా తన తీరు మార్చుకొని రాష్ట్ర అభివృద్ధికి సహకరిం చాలని హితవు పలికారు.

# అగ్నిమాపక కేంద్రాన్ని మండల కేంద్రంలోనే కొనసాగించాలి

– సీపీఐ నాయకులు అంజనప్ప డిమాండ్



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ వద్ద 2004వ సంవత్సరంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఆనాటి నుండి ఈనాటి వరకు వ్యవసాయ మార్కెట్ నందు కొనసాగుతూ ఉంది.అగ్నిమాపక సిబ్బందికి నూతన భవనము లేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వము ఈ సమస్యను గుర్తించి నూతన భవనము ఏర్పాటు చేయుటకు చొరవ చూపింది.రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల సరియైన స్థలము ఎంపిక చేయకపోవడం వల్ల ప్రజలకు అనుకూలం లేనటువంటి స్థలం ఎంపిక చేసి భవన నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వ అధికా రులు నిర్ణయించారు.కూటమి ప్రభుత్వం తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి జయచంద్రారెడ్డి ఈ సమస్యపై చొరవచూపి స్థానిక మండల హెడ్ క్వార్టర్ నందు భవనం ఏర్పాటు చేయుటకు ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లాలని సిపిఐ పార్టీ నాయకుడు అంజనప్ప డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ములకలచెరువు గ్రామం నందు ప్రభుత్వ అసైన్మెంట్ భూములు ఎన్నో ఉన్నాయని,కదిరినాధునికోట గ్రామం సర్వే నెంబర్ 91/ఎ 3.50 ఎకరాల భూమి ఉందని, ములకలచెరువు 1వ సచివాలయం పరిధిలో కొంత ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఇలాంటి ప్రభుత్వ భూములు ప్రభుత్వ భవనాలకు అనుకూలమైనవని, కూటమి ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కలెక్టర్ చమకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు టెండర్లకు పిలవడం జరిగింది.అగ్నిమాపక సిబ్బంది భవనం టెండర్లను రద్దుపరిచి ములకలచెరువు గ్రామం నందు సరియైన స్థలం ఎంపిక చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా భవనము ఏర్పాటు చేయాలని,టెండర్లకు పిలవాలని భారత కమ్యూనిస్టు పార్టీ,రైతు సంఘం,కార్మికులు,రైతులు కోరుతున్నార న్నారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజక వర్గం రైతు సంఘం నాయకులు మల్లికార్జున, రమేష్,ఏఐటిసి సలీం బాషా,ఆటో కార్మికులు ఉత్తన్న,ఆటో యూనియన్ సభ్యులు, నరసింహులు, శివప్ప,సదాశివప్ప,రైతులు పాల్గొన్నారు.

# రోడ్లపై వ్యాపారం చేసుకొనే వారికి త్వరలో గొడుగులు పంపిణీ

– మహాశివరాత్రికి పలు శివాలయాల్లో అన్నప్రసాద వితరణ – ఏబిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన పలు శివాలయాల్లోఅన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏబిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు.గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై సేవా కార్యక్రమాలన్ని ఎబిసి వెల్ఫేర్ అసోసి యేషన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని ప్రకటించారు. ఇందులో భాగంగా పేదల సంక్షేమానికి, విద్యార్థులకు అవసరమైన సహాయ, సహకారాలను అందిం చడంతోపాటు,ధూపదీప నైవేద్యాలకు ఆర్థిక ఇబ్బందు లతో ఉన్న ఆలయాల పురోభివృద్ధికి రోజువారి ఆదాయంతో జీవనం సాగిస్తున్న పేదలకు అండగా ఉండేలా సేవా కార్యక్రమాలు చేపడతా మన్నారు.ఇందులో భాగంగా మదనపల్లి మండలం వేంపల్లి పంచాయతీలో గల మల్లయ్యకొండ శివాలయంలో అన్నప్రసాద వితరణకు తమవంతుగా సహకారం అంది స్తున్నామన్నారు. అలాగే శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయంతోపాటు మరికొన్ని శివాలయాల్లో కూడ సేవా కార్యక్రమాలకు సహాయ,సహకారాలు అందిస్తున్నామని వెల్లడించారు.వేసవి కాలం ఎండలు ప్రారంభమైన నేపథ్యంలో రోడ్డుపై తమలపాకులు అమ్ముకొనే వ్యాపారులకు త్వరలో గొడుగుల పంపిణి చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి తరలిరండి

– ఎంఎస్పీ జాతీయ నాయకులు ఎస్.నరేంద్ర బాబు మాదిగ పిలుపు




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఈనెల 22 అనగా శనివారం అనంతపురం,బల్లా ఫంక్షన్ హాల్ నందు జరగనున్న ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలనీ ఎమ్మార్పిఎస్,ఎంఎస్పీ అనుబంధ సం ఘాల నాయకులు, కార్యకర్తలకు ఎంఎస్పీ జాతీయ నాయకులు ఎస్.నరేంద్ర బాబు గురువారం మాదిగ ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డ్ గ్రహీత మం దకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఈ సమా వేశంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై రాష్ట్ర ప్రభుత్వం నియమిం చిన ఏకసభ్య కమిషన్ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన ముగించుకొని,అతి త్వరలో తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పిం చభోతున్న నేపథ్యంలో ఎమ్మార్పిఎస్ అనుసరించాల్సిన వ్యూహాలు తీసుకోవాల్సిన నిర్ణయాలపై, ప్రపంచ చరిత్రలో నిలిచిపోయేలా భవిష్యత్తులో జరగనున్న లక్షల డప్పులు – వేల గొంతులు కార్యక్రమం జయప్రదంపై చర్చిస్తామని తెలిపారు.ఈ సమావేశానికి ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ విద్యార్థి, ఉద్యోగ, యువసేన, మహిళా ఇతర విభాగాల జాతీయ, రాష్ట్ర, జిల్లా ,నియోజకవర్గ,మండల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# బి.కొత్తకోట ఎంపీపీపై ఎంపిటీసీల అవిశ్వాస తీర్మానం

– తమ ప్రతిపాదనలను ఖాతరు చేయడం లేదని వెల్లడి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** బి.కొత్తకోట మండల ఎంపీపీ లక్ష్మీ నరసమ్మపై ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం పెట్టాలని లిఖితపూర్వకంగా స్థానిక ఎంపీడీవో శంకరయ్యకు లేఖ ఇచ్చారు.ఫిర్యాదులో ఎంపీపీ నియం తృత్వ పోకడలతో ఇతర ప్రాదేశిక సభ్యులు ప్రతిపాదనలను ఖాతరు చేయకపోగా,మండల అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలిగించే రీతిలో ప్రవర్తించడం వలన మాకు ఆమెపై నమ్మకం సన్నగిల్లింద న్నారు. జీవో ఎంఎస్ నెంబర్ – 200 పంచాయతీరాజ్ చట్టం ప్రకారము మేము అనగా 9 మంది సభ్యులు ఏకగ్రీవంగా మండల పరిషత్ అధ్యక్షురాలిపై అవిశ్వాసతీర్మానంప్రతిపాదించామనిలేకగురువారంఎంపీడీవో శంకరయ్య కు 9 మంది కలిసి అందించారు.ఈ అవిశ్వాస తీర్మానంపై ఎంపీడీవో శంకరయ్యనువివరణకోరగాఎంపిటిసిలులేఖఇచ్చిన మాట వాస్తమేనని,ఈ అంశాన్ని వెంటనే పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

# బీసీ కార్పొరేషన్ రుణాలకు ముగిసిన ఇంటర్వ్యూల ప్రక్రియ


– ఎంపీడీవో తాజ్ మాస్రూర్ వెల్లడి




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** బీసీ కార్పొరేషన్ల రుణాలకు దర ఖాస్తు చేసుకున్న వారికి గురువారం పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించిట్లు ఎంపీడీవో తాజ్ మాస్రూర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి మొత్తం వివిధ బ్యాంకులకు 143 యూనిట్లు రుణాలు మంజూరు కాగా 1580 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.ఆయా బ్యాంకు అధికారుల సమ క్షంలో ఇంటర్వ్యూలునిర్వహించి,దరఖాస్తులుపరిశీలించడం జరిగిందన్నా రు.పారదర్శకంగాలబ్ధిదారులఎంపికజరుగుతుందని,రుణాలు మం జూర యినవారికిత్వరలోనేసమాచారంఅందజేస్తామనితెలిపారు. ఇంట ర్వ్యూల నేపథ్యంలోదరఖాస్తుదారులతోఎంపీడీవోకార్యాలయం కిక్కిరిసిపోయింది.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**రైల్వేకోడూరు(రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజక వర్గం ఓబులవారిపల్లి మండలంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం రాత్రి కురుగుంట్ల పల్లి గ్రామంలో ఆ మహనీయుని జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శివాజీ మహారాజ్ ని అందరూ ఆదర్శంగా తీసుకొని రాభోవు కాలం లో మనం హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి కృషి చేయాలనీ శివాజీ జీవితం లో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని వచ్చిన హిందూ బం ధువులు చెప్పడం వల్ల ప్రయోజనం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ రైల్వే కోడూరు ప్రఖండ కార్య దర్శిబొమ్మలరాజుసురేష్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రామ సుబ్బారెడ్డి బజరంగ్దళ్ సంయోజక్ వెంకయ్య రాజు సాహసంయోజిక్ కరుణాకర్ రెడ్డి కేశవరాజు ముఖ్య అతిథులుగా వారి ఆధ్వర్యంలో కురుగుంట్ల పల్లి గ్రామంలో ఆ మహనీయుని జయంతి కార్యక్రమం శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకొని రాభోవు కాలం లో మనం హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికికృషిచేయాలనీశివాజీజీవితంలోజరిగిన సంఘటనలను వచ్చిన హిందూ బంధువులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రైల్వే కోడూరు ప్రఖండ కార్యదర్శి బొమ్మల రాజు సురేష్ తోపాటు బిజెపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పులివెందుల యూట్యూబ్ హాస్యనటులను సన్మానించిన చైర్మన్, మాజీ డైరెక్టర్







పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : రంగనాథ స్వామి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ హాస్యనటులను రైతు బిడ్డ హరి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పఠాన్, రాఘవేంద్రారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, శివారెడ్డి, మురళి, చిక్కని హరికుమార్, భాష లను గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అంబకపల్లి నారాయణస్వామి, వాల్మీకి సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు అంబకపల్లె బాలుడు లు దుష్యాల్వాలతో పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో కూడా హాస్యనటులు ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. మీరు యూట్యూబ్ చానల్లో తమదైన శైలిలో చిన్న చిన్న లఘు చిత్రాలు తీస్తూ అందరిని నవ్వింప చేస్తున్నారన్నారు. వీరు గతంలో మంజునాథ్ రెడ్డి డైరెక్షన్లో మా ఊరి సినిమా లో కూడా నటించడం జరిగిందన్నారు. వీరందరూ ఇంకా పైపైకి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు బాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, మాధవాచారి, దశరథ రామిరెడ్డి, జేషియస్ ఇంచార్జ్ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో వైకాపా, టిడిపి దొందూ దొందే..

## కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి – డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: రైతులను ఆదుకోవడంలో అటు వైకాపా,ఇటు టిడిపి దొందూ దొందే అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు.గురువారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పై రెండు పార్టీలు రైతు దుష్మన్ పార్టీలన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదు.రైతు ఏడ్చిన రాజ్యం,ఎద్దు ఈడ్చని సేద్యం బాగుపడవని పెద్దలు అన్నారు.ఈ వాస్తవాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతుల కోసం అనేక పథకాలు అమలు చేశాయి.హరిత విప్లవం,వ్యవసాయ రుణాల మాఫీ,పంటల బీమా,ఇన్పుట్ సబ్సిడీ,పంట రుణాలు, వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీ రుణాలు,డ్రిప్ ఇరిగేషన్,ఉచిత విద్యుత్, జలయజ్ఞం, గిట్టుబాటు ధర కల్పించడం ఇలా అనేక పథకాలు అమలు చేశాయి .శ్రీశైలం జలాశయం, నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజి, ధవళేశ్వరం బ్యారేజ్‌లను నిర్మించి ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణగా చేశాయి. తెలుగుగంగ, గాలేరు నగరి,హంద్రీ నీవా,పులిచింతల,వెలుగొండ ప్రాజెక్టులలో సింహ భాగం కాంగ్రెస్ పాలనలోనే పూర్తి అయ్యాయి. వ్యవసాయ,సాగునీటి రంగాలకు బడ్జెట్ కేటాయింపులు గణనీయంగా వుండేవి.వ్యవసాయం పండుగ కావాలి అన్న రీతిలో కాంగ్రెస్ పాలనలో పథకాలు అమలయ్యేవి. దురదృష్ట వశాత్తూ తర్వాత అధికారం లోకి వచ్చిన టిడిపి,వైకాపా ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. వైకాపా పాలనలో పంటలకు గిట్టుబాటు ధర లేదు.పంటల బీమా సక్రమంగా అమలు కాలేదు.ఇన్ పుట్ సబ్సిడీ సకాలం లో అందేది కాదు.పావలా వడ్డీకి పాడే కట్టారు.సు న్నా వడ్డీకి సున్నం పెట్టారు.డ్రిప్ ఇరిగేషన్ కు తిలోదకాలిచ్చారు. సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది.రైతు భరోసా క్రింద 5000లు కోత పెట్టడం జరిగింది. టిడిపి కూటమి పాలనలో రైతుల పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యి లో పడ్డట్టు అయింది. అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతి రైతుకు ఏటా రూ 20, 000 లు ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు.అధికారం లోకి వచ్చి 8 నెలలు అయినా ఇంకా అమలు కాలేదు.మిర్చి రైతులు అల్లాడిపోతున్నారు. దిగుబడి తగ్గింది.గతంలో క్వింటాలుకు 18 వేల నుంచి 23 వేల రూపాయలు దక్కేది.ఈ సంవత్సరం 7 నుంచి 13 వేల రూపాయలు మాత్రమే దక్కుతోంది.రాయల సీమ,ప్రకాశం జిల్లాలలో రబీ లో ప్రధాన పంట అయిన బుడ్డ శనిగ పరిస్థితి అంతే. అన్నదాత సుఖీభవ పథకం క్రింద వెంటనే రైతుల ఖాతాల్లో రు 20,000 లు వేయాలని, క్వింటాల్ మిర్చి రు 15,000 కు ప్రభుత్వమే కొనాలని,క్వింటాల్ బుడ్డ శనిగ రు 10,000 చొప్పున మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ టీచర్లకు" భాషా పరిజ్ఞానం"పై మూడవరోజు శిక్షణా కార్యక్రమం





కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని కలసపాడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో " జ్ఞాన జ్యోతి"120 రోజుల అంగన్వాడీ టీచర్ల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మూడవరోజు "భాషా పరిజ్ఞానం" పై ఎం.ఈ.ఓ. మరియు కోర్సు డైరెక్టర్, పీ.జే. ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీలలో ఉన్న అంగన్వాడి కేంద్ర టీచర్లకు గత రెండు రోజుల నుండి వివిధ రకాల అభ్యసన పద్ధతులను ఉపయోగించి డి ఆర్ పి ల ద్వారా శిక్షణ కార్యక్రమాల అందిస్తున్నామన్నారు. అయితే మూడవరోజు "భాషా పరిజ్ఞానం"పై డిఆర్పిలు ఎన్. శివారెడ్డి, కృష్ణారెడ్డి, భూతపాటి ప్రభా కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్నకుమారి అందరూ కలసి ఆటపాటలతో నృత్య రూపంలో కార్యకర్తలను సంతోషపరిచారు. అనంతరం డిఆర్పి శివారెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరముల విద్యార్థులకు ఎలా భాషాపరమైన విద్యను అందించాలి? అందులో గల సూచనలను, పద్ధతులను వివిధ రూపాలలో కథలు, పాత్ర అభినయం, సంభాషణలు, చిత్రాలను చూచి అనుకరించటం లాంటి విషయాల గురించి క్లుప్తంగా చెప్పారు . అనంతరం డిఆర్పి భూతపాటి ప్రభాకర్ చక్కటి పాటతో అందరిని ఆనందింప చేశారు. కృష్ణారెడ్డి, మరియు రత్నకుమారి వారికున్న లయ, విన్యాసంతో, నృత్య రూపంలో అంగన్వాడీ కార్యకర్తలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఫైలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## వైద్యాధికారి డాక్టర్ : సుభాషిణి



లింగాల మేజర్ న్యూస్: లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాతిరెడ్డిపల్లె కు చెందిన ఫైలేరియా వ్యాది కేసుకు బోధవ్యాది నివారణ కార్యక్రమములో భాగంగా, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి, జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాలతో యం.యం.డి.పి కు సంబందించిన కిట్ ను వైద్యాధికారి డాక్టర్: సుభాషిణి పంపిణి చెయ్యడమైనది. ఈ కార్యక్రమములో డాక్టర్: సుభాషిణి మాట్లాడుతూ ఫైలేరియా రోగభాధితుల నిర్వహణ మరియు వైకల్య నివారణ వ్యాధి బారినపడిన వ్యక్తులకు తగిన చికిత్స, శరీర శుభ్రత, పునరావాసం వంటి సేవలను అందించడం ద్వారా ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడం. శరీర వైకల్యాలను తగ్గించడానికి, నివారించడానికి తీసుకునే చర్యలు, ఉదాహరణకు ఫిజియోథెరపీ, సర్జరీ, స్వీయ సంరక్షణ, ఆరోగ్య అవగాహన.ముఖ్యంగా ఫైలేరియా వంటి వ్యాధుల వల్ల సంభవించే శరీర వాపు హైడ్రోసీల్ వంటి సమస్యలను తగ్గించేందుకు ఉపయోగపడే ఒక వ్యూహం.ఫైలేరియాసిస్ యొక్క తీవ్రమైన దశలలో మానసిక, శారీరక, సామాజిక బాధలను తగ్గించడానికి.బాధితుల జీవిత నాణ్యతను మెరుగుపరచడానికి.ఈ వ్యాధిని నివారించి, నియంత్రించడానికి మరియు దీర్ఘకాలిక దుష్ప్రభావాలను తగ్గించడానికి.ఫైలేరియాసిస్ వ్యాధి వ్యాప్తిని నియంత్రించడంతో పాటు, బాధితుల బాధలను తగ్గించవచ్చు.అని డాక్టర్ సుభాషిణి అన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్ కళ్యాణ్ దినకర్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సి.హెచ్.ఓ శివరాం, పి.హెచ్.ఎన్. కుసుమ కుమారీ, సూపర్ వైజర్ హాషియా బేగం మరియు పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లకు బారికెట్లు వితరణ





పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణం లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు భారతి సిమెంట్ కంపెనీకి చెందిన 50 భారీ కేట్లను వితరణగా ట్రాఫిక్ సిఐ హాజీవులికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారతి సిమెంట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ శాఖ, మల్లారెడ్డి మార్కెటింగ్ అధికారి కొండల్రెడ్డి, మేనేజర్,ప్రతాపరెడ్డి లు గురువారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ సిఐ కి నూతనంగా ఏర్పాటు చేసిన భారీ కేట్లను ప్రారంభించి వారికి విస్తరణంగా అందజేశారు, అలాగే పాత బస్టాండ్ లో వెలిసిన పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయానికి కూడా ఐదు భారీ గేట్లను భారతి సిమెంట్ ద్వారా అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా భారతీయ సిమెంట్ తరఫున ప్రతి ఏడాది ఏదో ఓ రూపంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తూ చేస్తున్నమన్నారు అందులో భాగంగా సుమారు 30 భారీ కేట్లను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తో పాటు వెంకటేశ్వర స్వామి ఆలయానికి భారీ కేట్లను వితరణంగా ఇవ్వడం జరిగింది అన్నారు కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు భారతి సిమెంట్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని సయ్యద్ అక్బర్ బాషా వేడుకోలు




కడప, మేజర్‌న్యూస్ : తన తల్లి ద్వారా సంక్రమించిన స్థలాని ఆక్రమించిన వారిపై తగిన చర్యలుచేపట్టి తనకు తగిన న్యాయం చేయాలని బాధితుడు సయ్యద్ అక్బర్‌బాష కోరారు.ఈ మేరకు తన ఆక్రమిత స్థలం కబ్జాపై ఆయన మీడియాతో మాట్లాడారు. తాను చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి రిటర్డ్ కావడం జరిగిందన్నారు. కడప నగర పరిధి అంగడివీధి ప్రాంతంలో తమ తల్లి నుంచి గతంలో స్థలాన్ని కొనుగోలు చేశామన్నారు. తన ఇంటి స్థలం రెండు సెట్లు ఉండాలని, ఈ స్థలంలో కొంత స్థలాన్ని రైల్వే గ్యాంగ్‌మెన్ రెహమాన్ ఆక్రమించుకున్నాడన్నారు. రైల్వేస్టేషన్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న సందులో ఉన్న తన స్థలంపై రెహమాన్ కన్నేసి దౌర్జన్యపూరితంగా వ్యవహారిస్తూ ఆక్రమణకు పాల్పడినట్లు తెలిపారు. తన స్థలానికి సంబంధించి అన్ని పత్రాలు ఉన్నప్పటికీ ఆక్రమణదారుడు తమ మాటలను లెక్కచేయకుండా దౌర్జన్యకరంగా వ్యవహారిస్తున్నారన్నారు. ఈ విషయంగా బాధితుడైన తనకు తగిన న్యాయం జరిగేలా చూడాలని ఆయన అధికారులను కోరుతున్నారు.

## ఏపీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన వినోద్ కుమార్, జివి రమణ



కడప, మేజర్‌న్యూస్ : కడప నగరం ఆర్ అండ్ బి బంగ్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మలను మర్యాదపూర్వకంగా గురువారం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్, కడప జనసేన నాయకులు జి వి రమణయ్యలు కలిశారు. అనంతరం వారు సంయుక్తంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ లోన్లకు సంబంధించి మాలలకు బ్యాంకులో జరుగుతున్నటువంటి అన్యాయాలపై ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గారితో చర్చించడం జరిగిందనీ, దళిత నాయకులు ఏదైనా విషయం మీద పోలీస్ స్టేషన్లో వెళితే అక్కడ పోలీస్ శాఖ వారు దళిత సంఘాల నాయకులుగా గుర్తించి తగిన విలువలు ఇవ్వలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షులులింగం సంజీవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నికట్ల సాగర్, రాష్ట్ర రాయలసీమ అధ్యక్షులు చంద్ర,బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల ఓబయ్య, ప్రేమ్, పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా కలసి రండి..




కడప మేజర్ న్యూస్ కడప నగరం మాసాపేట ప్రాంతంలో తొలగించిన రాముని ఆలయాన్ని పునర్నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని స్థానిక ప్రముఖులు పిలుపునిచ్చారు.కడప నగర రోడ్ల విస్తరణలో భాగంగా గతంలో ఆలయాన్ని కూల్చిన సమయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి దేవతామూర్తుల విగ్రహాలను ప్రక్కన పెట్టడం జరిగిందన్నారు. ఈ క్రమంలో దేవాలయ నిర్మాణానికి మేయర్ సురేష్‌బాబు చొరవ తీసుకుని 2023%-%24లో రూ. 43 లక్షల నిధులు సైతం మంజూరు చేశారన్నారు. దేవుని ఆలయానికి సంబంధించి చేపట్టే పనికిగాను ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సి ఉందన్నారు. ఇందులో పార్టీలు, వర్గాలు, పట్టింపులకు తావు లేదన్నారు. ప్రతినిత్యం పూజలు నిర్వహించుకునే ఆలయ నిర్మాణానికి ముందుకు రావాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ విషయంగా కొంతమంది వివాదాలు రేగేలా వ్యవహారించడం సరికాదన్నారు. అందరితో కలిసి ముందుకు వెళ్లేందుకు తాము సిద్దంగా ఉన్నామని, ప్రతి ఒక్కరూ పవిత్రమైన ఆలయ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురుభక్తులు, ఆలయ కమిటీ ప్రతినిదులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు బ్యాంకు సేవలపై అవగాహన




పులివెందుల, మేజర్‌న్యూస్ : కెనరా బ్యాంక్ ప్రజల సౌకర్యార్థం బ్యాంకు సేవలను ప్రజలు ముంగిటకు తీసుకొస్తున్నామని కెనరా బ్యాంక్ రీజనల్ కార్యాలయ డివిజనల్ మేనేజర్ విలియం కుమార్, డివిజనల్ మేనేజర్ కృష్ణ చైతన్య లు అన్నారు గురువారం రీజనల్ మేనేజర్ మురళీమోహన్ ఆదేశానుసారం కెనరా బ్యాంక్ రీజనల్ కార్యాలయ డివిజనల్ మేనేజర్ విలియం కుమార్, డివిజనల్ మేనేజర్ కృష్ణ చైతన్య వారి సిబ్బంది ప్రజలకు,వర్తకులకు డిపాజిట్ల పైన లోన్స్ పైన డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. బ్యాంకు సేవల సంబంధించి బ్యాంకు కల్పించనున్న వివిధ సేవలను ప్రజలకు విడమర్చి తెలియజేశారు. ప్రజలకు ఇన్సూరెన్స్ భయం కానుంటే పెన్షన్ సదుపాయం ఇటువంటి ఎన్నో సేవలను కెనరా బ్యాంకు ప్రజలకు సేవలు అందిస్తున్నదని,ఇటువంటి సేవలు ప్రజలు వినియోగించుకుంటే కుటుంబానికి మీకు ఎంతో ఆదరవు ఉంటుందని పట్టణంలోని మెయిన్ బజార్, ముద్దనూరు రోడ్డు, అంబకపల్లి రోడ్డు,పార్నపల్లి రోడ్డు, అమ్మవారి శాల వీధి వివిధ దుకాణాల యజమానులకు కెనరా బ్యాంకు సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్‌లో పేదల గుడిసెలపై రెవెన్యూ అధికారుల కక్ష సాధింపు చర్యలను మానుకోవాలి : డిహెచ్‌పిఎస్



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలో జానెడు స్థలం లేని నిరాశ్రయులు కమ్యూనిస్టు పార్టీ ఆశ్రయంతో వేసుకున్న గుడిసెలను తొలగించేందుకు బద్వేలు రెవెన్యూ యంత్రాంగం బద్వేలు డివిజనల్ రెవిన్యూ అధికారి కక్షపూరితంగా వ్యవహరించడం అన్యాయం అని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మిడుతూరు ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు ఆర్డీవో కార్యాలయం సమీపంలో విలేకరులతో మాట్లాడుతూ బద్వేల్ లో దళితులు,మైనార్టీలైన పేదల గుడిసెలపై అగ్రవర్ణాలైనా కబ్జాకోర్లు చేసే కుట్రాలకు మద్దతు పలుకుతున్న రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని దళితులైన పేదల గుడిసెలపై రెవెన్యూ అధికారులు కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని లేనిపక్షంలో దళిత హక్కుల పోరాట సమితి గా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలో చేపడతామని వారు హెచ్చరించారు. బద్వేలు పట్టణంలో ప్రభుత్వ వంక వాగు భూములను అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇష్టానుసారంగా వేల ఎకరాలు కబ్జాలు చేసి ఉంటే వాటిపైన ఎటువంటి చర్యలు తీసుకొని రెవెన్యూ అధికారులు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి రెండు సెంట్లు భూమి ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం. పేదలు గుడిసెలు వేసుకొని ఉంటే. వాటిపైన కక్షపూరితంగా రెవెన్యూ అధికారులు డబ్బున్న కబ్జాకోరులకు కుట్రలకు మత్తాసు పలుకుతూ పేదలకు ఒక న్యాయం కబ్జారాయుళ్లకు ఒక న్యాయం పాటించడం అన్యాయం అన్నారు.పోలీసు బెటాలియన్ ఫోర్సుతో గుడిసెలపై దాడి చేసి గుడిసెలను తొలగించేటువంటి ఆలోచనతో రెవెన్యూ యంత్రాంగం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. ఇలా చేయడం ఎంతవరకు సమంజసము. ఈ విషయంలో పేదల గుడిసెలపైన మానవత్వంతో జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని బద్వేల్ రెవెన్యూ అధికారులు పేదల గుడిసెలపై కక్ష సాధింపు చర్యలను చేయకుండా ఆపాలని వారు కోరారు. ఈ విధమైన ఆలోచన పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారిని మానసిక క్షోభకు లోను చేయడం సరైన చర్యనా! కాదా! రెవెన్యూ అధికారులు ఆలోచించుకోవాలి.. పెద్ద పెద్ద కబ్జాకోరులను వదిలేసి .అంత హడావిడిగా పేదల గుడిసెలను తొలగించాల్సిన అవసరం ఆలోచన ఏమిటో ఎవరికి అంతు పట్టని విషయం...అదే నిజమైతే అధికార యంత్రాంగం దీనిపై పునరాలోచన చేసి విరమించుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి గా మేము కోరుతున్నాము అందులో ముఖ్యంగా పేద ప్రజల సమస్య కావున అధికారులు మానవతా దృక్పథంతో జిల్లా కలెక్టర్ గారు ఆలోచించి పేదల గుడిసెలను కాపాడాలని మనవి అని తెలియజేశారు.

# ఎల్‌ఐసిలో నూతన నియామకాలు చేపట్టాల్సిందే

### మెజారిటీ సంఘానికి గుర్తింపు పునరుద్ధరించాల్సిందే – దేశవ్యాప్త ఒక్క గంట ఎల్‌ఐసి సిబ్బంది సమ్మె జయప్రదం సమ్మె సందర్భంగా వివిధ ఉద్యోగ సంఘాల నేతలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్: ఎల్‌ఐసి లో గత ఏడేండ్లలో 15 వేల మంది ఉద్యోగులను తగ్గినారని, సంస్థ కోసం, పాలసీదారుల కోసం తక్షణమే నూతన నియామకాలు చేపట్టాల్సిందేనని ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం జమ్మలమడు బ్రాంచి కార్యదర్శి డి.నరసింహం డిమాండ్ చేశారు. స్థానిక బ్రాంచి కార్యాలయం ఎదుట బ్రాంచి అధ్యక్షుడు ఏ.బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఒక గంట దేశవ్యాప్త సమ్మె కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఇన్సూరెన్స్ రంగం రూపురేఖలు మారిపోతున్న దశలో, నూతన తరం పాలసీదారుల ఆకాంక్షల మేరకు పనిచేయాలంటే ఉన్నత విద్యావంతులైన, హైటెక్ పరిజ్ఞానం ఉన్న యువత నూతన ఉద్యోగులుగా నియమించుకోవాల్సిన అవసరం ఎల్‌ఐసికి ఉందని అన్నారు. జవాబుదారీతనం లేని ఔట్సోర్సింగ్ స్థానంలో రెగ్యులర్ నియామకాలే పరిష్కారమన్నారు. యూపీఎస్సీ తరహాలో ప్రతి ఏటా ఎల్‌ఐసి లో అవసరమైన మేరకు నియామకాలు చేపట్టాలన్నారు. దేశంలో ఉన్న 80 శాతం ఎల్‌ఐసి సిబ్బందికి ప్రాతినిధ్యం వహిస్తున్న తమ సంఘం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) కు గుర్తింపు పొందిన సంఘంగా హోదాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సంస్థ కోసం, పాలసీదారుల కోసం, సిబ్బంది కోసం విషయాల దృక్పథంతో పనిచేస్తున్న అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం భారత కార్మికోద్యమ చరిత్రలో ఆదర్శప్రాయమైనదని, ఆ సంఘానికి గుర్తింపు పునరుద్ధరించడమంటే సంస్థలో ప్రజాస్వామిక సాంప్రదాయాలు నిలపడమేనని, కోరారు,క్లాస్–1.ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు,క్లాస్–2 ప్రతినిధులు, ఏజెంట్ల నాయకులు సంఘీభావం వ్యక్తం చేశారు. బ్రాంచి మేనేజర్ టి.వి.సుబ్బయ్య, యన్.వి.కృష్ణా రెడ్డీ, నరసింహులు, నిర్మల, పవన్‌కుమార్ రెడ్డి, లియాఫీ, అద్యక్షులు, కే.గురు శేఖర్ ఏజంట్ మిత్రులు మాట్లాడినారు.ఎల్‌ఐసి మాత్రమే బలమైన దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైనదని, ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఎల్‌ఐసి యాజమాన్యం ఏకపక్ష ధోరణులు మాని ప్రజాస్వామికంగా వ్యవహరించాలన్నారు.ఈ ఒక్క గంట సమ్మె కార్యక్రమంలో యూనియన్ల నాయకులు హరినాయక్,బ్రహ్మయ్య, ఆఫీసు సిబ్బంది మరియు ఆఫీసు బాయ్స్ పాల్గొన్నారు.

# పురాతన తిమ్ములమ్మ దేవాలయం గుర్తింపు...!




మైదుకూరు, మేజర్‌న్యూస్ :మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని మావిళ్ళపల్లెకు, కొత్తపల్లెకు ఉత్తర దిక్కులో "తిమ్ములమ్మ" దేవాలయంను గుర్తించినట్లు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మీడియాకు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మిశెట్టి మాట్లాడుతూ ఈదేవాలయ పరిసర ప్రాంతాలలో పురాతన కాలంలో పిచ్చి పాడు అనే గ్రామం ఉండేది. కానీ ఈ ఊరు కాలక్రమేనా అంత రించిపోయిందన్నారు. దేవాలయంకు ఎదురుగా పోతురాజు విగ్రహం ఉండేది. పిలిస్తే పలికే దేవత తిమ్ములమ్మ అని ప్రజల ప్రగాఢ విశ్వాసమని చెప్పారు. ఆలయంలో తిమ్ములమ్మ అత్యంత ఆకర్షిణీయంగా కానవస్తోందన్నారు. తల్లి చతుర్భుజమై కుడి వైపుపై చేతిలో ఢమరుకం కింది చేతిలో కత్తి పట్టుకుని ఉందని చెప్పారు. ఎడమవైపు పై చేతిలో త్రిశూలాన్ని ,క్రింది చేతిలో జ్యోతి పట్టుకొని ఆద్యంతం అబ్బురపరుస్తుందన్నారు. ఈ విగ్రహంలో చీర ధరించినట్లుగా శిల్పులు చిత్రీకరించారన్నారని తెలిపారు. కుడికాలు క్రింద ఒక మృగరాజు, ఎడమ కాలు కింద ఒక వ్యక్తిని తొక్కుతున్నట్లు కానవస్తోందన్నారు... ఆలయానికి ఇటీవల మరిమత్తులు జరిగాయని చెబుతున్నాను. ఈ దేవాలయం గురించి కొత్తపల్లె ఇంగ్లీష్ గ్రామర్ పుస్తక రచయిత గోశెట్టి చంద్ర మోహన్ తనకు చెప్పినట్లు చరిత్రకారుడు వివరించారు. ఈ ఆలయ ఛాయాచిత్రాలను ప్రముఖ స్థపతి, వాస్తు శిల్ప కళా వాచస్పతి ఈమని శివనాగిరెడ్డి కి పంపగా ఆయన ఈ దేవాలయం రెండు శతాబ్దాల క్రితం నాటిదని తెలిపారని చరిత్రకారుడు రమేష్ విశదీకరించారు..

# వెలుగొండ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించండి

## రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డిమాండ్

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ళ ఆర్టీసీ బస్టాండ్ నుంచి రైతుసంఘం మండల కమిటీ ఆద్వర్యంల్లో వెలుగొండ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్ లో 2వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి పూర్తి చేసి పోరుమామిళ్ల, కలసపాడు రైతాంగాన్ని ఆదుకోవాలని గురువారం తాహాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ ఉద్దేశించి ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ1996వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఇప్పటికి 30 సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ప్రాజెక్ట్ పూర్తి చేయలేదని, శంకుస్థాపన చేసిన చంద్రబాబు నాయుడు 4 సార్లు సీఎంగా గెలిచి సీఎం హెూదాలో ఉండి కూడా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయారని వెలుగొండ ప్రాజెక్టుకు 400 కోట్ల రూపాయలు అంచనా వేసి నాలుగు లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని, 20 లక్షల మందికి త్రాగునీరు అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇన్నేళ్లు అవుతున్న ఇప్పటికీ చెంబుడు నీళ్లు కూడా అందించలేకపోయారని వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉంటే ఈ ప్రాంత వాసుల వలసలు ఆగిపోయేవని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తామని చెబుతున్నటువంటి చంద్రబాబు నాయుడు ఇక్కడున్నటువంటి రాయలసీమ ప్రకాశం జిల్లాలకు 34 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే ఒక్క సంవత్సరంలోనే అటు రాయలసీమలోని ప్రాజెక్టులు ఇటు ప్రకాశం జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టు నిమ్స్ క్యారీడర్ వంటి పరిశ్రమలను స్థాపించవచ్చు అన్నారు. లోకేష్ పాదయాత్ర సమయంలో కనిగిరి ప్రాంతానికి వచ్చినప్పుడు చిన్నపిల్లల దగ్గర నుండి ప్రతి ఒక్కరు ఫ్లోరైడ్ బారినపడి మోకాళ్ళలో గుజ్జు అరిగిపోయి దీనస్థితిలో ఉన్నటువంటి వారిని చూసి మీకు అండగా నేనున్నాను అధికారంలోకి వచ్చిన తర్వాత మీకు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి తాగు , సాగుకు నీరు అందిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టి అందులో ఒక్క రూపాయి కూడా వెలిగొండ ప్రాజెక్టుకు కేటాయించలేదని మళ్లీ ఇప్పుడు 24 వ తారీఖున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ ప్రవేశం పెట్టబోతున్నట్లు చెబుతున్నారు. ఈ బడ్జెట్లో



వెలిగొండ ప్రాజెక్టుకు 2000 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. 2016 సంవత్సరంలో రాయలసీమకు నీళ్లు అందించేందుకు పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టినట్లు చంద్రబాబు నాయుడు తెలిపారు ఈ ప్రాజెక్టును 2016లో మొదలుపెట్టి 2017లో పూర్తిచేసి ఒక్క సంవత్సరంలోనే పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశామని 1300 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పిన చంద్రబాబు నాయుడుని రాయలసీమ ప్రకాశం జిల్లా వాసులు ఈ ప్రాజెక్టు పై జీవో ఇవ్వమని అడగగా మీకు జీవో కావాలా నీళ్లు కావాలా అని నీళ్లు జీవో రెండు ఇవ్వలేదు. ఈరోజు వెలుగొండ ప్రాజెక్టుకు నికర జలాలు కావాలి అంటే ఎక్కడి నుంచి వస్తాయి అన్న చందంలో మాట్లాడుతున్న ప్రభుత్వాలు పట్టిసీమ ప్రాజెక్టు నుండి కృష్ణ డెల్టాలకి 80 టీఎంసీల నీళ్లు ఇచ్చి కృష్ణా నదిలో మిగిలిన నీటిని నికర జలాలుగా మలిచి వెలుగొండ ప్రాజెక్టు నీరు అందించవచ్చని ఆ ప్రయత్నం చేయటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. నిరసన అనంతరం తాహాసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి జిల్లా రైతు సంఘం నాయకులు యన్ .భైరవ ప్రసాద్ మహిళా సంఘం జిల్లా నాయకురాలు గౌసియా బేగం, రైతు సంఘం నాయకులు రవి పూసపాటి శ్రీనివాసులు నారాయణ శేషయ్య నాయుడు గుండాల శ్రీనివాసులుప్రకాశం చిన్నయ్య ప్రసాదు, సాయి బీబీ ,మేరీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేపట్టే పి.4 సర్వేలో ప్రతి సచివాలయ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలి



కలసపాడు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 సర్వేను (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమంలో కలసపాడు మండలంలోని ప్రజలందరూ సర్వే చేస్తున్న వారికి వాస్తవ సమాచారాన్ని తెలియ జేయాల్సిందిగా కోరడమైనదని ఎంపీడీవో మహబూబ్ బీ పేర్కొన్నారు.మండల గ్రామస్థాయి నుండి నిరుపేదలైన ప్రజలకు, సంఘంలో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక మరియు మౌలిక సదుపాయములు కల్పించుట దీని యొక్క ముఖ్యమైన ఉద్దేశ్యం. ప్రస్తుతము ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని యధాతథంగా ఉంటాయి. కావున ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా సచివాలయ సిబ్బంది మీ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ మీయొక్క సమాచారాన్ని ఇవ్వవలసిందిగా గౌరవ వైస్సార్ కడప జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరె సైన్స్ లో తెలిపారు. సర్వే ముగిసెంతవరకు సచివాలయ సిబ్బంది ప్రభుత్వ యంత్రాంగం ఏ ఒక్కరూ సెలవు పెట్టడంగాని విధులకు హాజరు కాని ఎడల కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు కావున కలసపాడు మండలంలోని ప్రజలందరూ ఈ సర్వేలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీడీవో మబూబ్ బీ తెలిపారు.

# పోత్తపి విశ్వనాథ్ చికిత్స పొందుతూ మృతి



గోపవరం మేజర్‌న్యూస్ : బద్వేలు నియోజకవర్గం, గోపవరం మండలం ఎస్,రామ పురం పంచాయతీ, రేకలా కుంట గ్రామం గోపవరం మండల నాయకులు పొత్తపి మనోహర్ సొంత తమ్ముడు పొత్తపి విశ్వనాథ్ జన సైనికుడు నిన్న రాత్రి కడప హాస్పటల్ లో చికిత్స పొందుతూ గుండె పోటుతో తుది శ్వాస విడిచారు. వారికి జనసేన పార్టీ తరుపున ఘన నివాళులు అర్పించిన కోటపాటి వెంకటేష్, కడప జనసేన ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు గోపవరం మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కాలువపల్లి జనసేన నాయకులు బండారు శ్రీకాంత్, తుడిమెళ్ల సురేంద్ర మరియు జనసేన కార్యకర్తలు నివాళులు అర్పించారు.


# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు, ఇంటర్ పరీక్షలు, పి4 సర్వే, వాట్సప్ గవర్నెన్స్, ప్రజాస్పందనలపై.. అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ వైయస్సార్ జిల్లా, ఫిబ్రవరి 20: రానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం అమరావతి నుండి... గ్రూప్-2,ఇంటర్ పరీక్షలు, పి4 సర్వే, వాట్సాప్ గవర్నెన్స్, ప్రజాస్పందనలు, తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... గ్రూప్-2 పరీక్ష




కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా నిర్వహించాలన్నారు.

# ఏపీ మాల కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన జనసేన పార్టీ నాయకులు



కమలాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ మరియు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ కమలాపురం నియోజకవర్గం నాయకులు రామ్ సిద్ధు, రాము, వంశీ, బాబు ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి పూల బొకేతో స్వాగతం పలికి. అనంతరం, జిల్లా ప్రస్తుత పరిస్థితులు, జనసేన పార్టీ బలోపేతంపై, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రస్తుత అంశాల పైన మరియు ఇతర ప్రాధాన్య అంశాలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు.

# చిన్నారులసమగ్ర అభివృద్ధి కోసమే శిక్షణ

## ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి

రాజుపాళెం, మేజర్‌న్యూస్: చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసమే జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రొద్దుటూరు రూరల్ ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి అన్నారు గురువారం మండల కేంద్రమైన రాజుపాళెంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో జ్ఞాన జ్యోతి పై అంగన్ వాడి కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ పాల్గొన్నారు అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆటపాటలతో పాటు ప్రీ స్కూల్ విద్యను అందించేందుకు అంగన్ వాడి కార్యకర్తలకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు ఈ శిక్షణలో డిఆర్పీలు విద్యను నేర్పే విధానంలో మెళకువలను ఈ శిక్షణ ద్వారా అందిస్తారన్నారు పిల్లల్లో అభ్యసనా నైపుణ్యాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు మండలంలోని అన్ని అంగన్ వాడి కేంద్రాల కార్యకర్తలకు ఇప్పటికే మూడు రోజులు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామన్నారు ఇంకా మూడు రోజులు పాటు



జ్ఞాన జ్యోతి పై శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ రామస్వామి రెడ్డి డిఆర్పీలు శ్రీనివాసుల రెడ్డి కిషోర్ కుమార్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి విజయేశ్వరి అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# అరుణ కుమారుని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు కృష్ణవేణి, జ్యోతి..



కడప, మేజర్‌న్యూస్ : ఐ.అరుణ కుమారికి డాక్టరేట్ వచ్చినందున మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు కృష్ణవేణి, కమలాపురం అంగన్వాడి వర్కర్ల ఇంచార్జ్ తలారి జ్యోతి లు గురువారం కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి అవార్డులు ఎన్నో రావాలని అలాగే ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మహిళ నాయకురాలు తులసమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# అధికార పార్టీ నాయకుల పేరుతో దందాలు : తల పట్టుకుంటున్న అధికారులు

**రైల్వే కోడూరు( రూరల్) మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో కొంతమంది అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పుకొని పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో దందాలు నిర్వహిస్తున్నారని భారీగా ఆరోపణలు వెలువెత్తుతు న్నాయి. ఇందులో భాగంగా అధికార పార్టీకి చెందిన ఒక ముఖ్య నాయకుడి జన్మదినం సందర్భంగా పలు రకాలుగా విలేకరులకు ఏదో చేస్తామని మాయ మాటలు చెప్పి పనులు చేసుకుంటూ పలు రకాల డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో మాయమాటలతో పనులు చేసుకుంటున్నారని మండలంలో భారీగా ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ఈ విషయాన్ని సంబంధిత అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకుడికి చేరవేయడం జరిగిందని కొంతమంది బహిరంగంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు మండలంలో లక్షలాది రూపాయల కాంట్రాక్ట్ చేస్తూ బిల్లులు కోసం నానా రకాలుగా మాయ మాటలతో పంచాయతీరాజ్ అధికారులను మభ్యపెడుతున్నారని గత రెండు రోజులుగా ఆరోపణలు పూర్తిస్థాయిలో వినవస్తున్నాయి. ముఖ్యంగా రైల్వే కోడూరు ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన నాయకులతో మంతనాలు జరుపుకున్న పలు రకాల నాయకుల పేర్లు చెప్పి బిల్లులు చేయమని పలు రకాలుగా అధికారులను ఇబ్బంది పెడుతున్నారని సంబంధిత అధికారులే బహిరంగ విమర్శిస్తున్నారు. తమకు ఉద్యోగాలు ఉండాలా లేక పోవాలా అన్న అనుమానాలతో దినదినా గండంగా పంచాయతీరాజ్ అధికారులు ఆలోచిస్తున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వానికి చెందిన ఒక నిజాయితీ వైసిపి నాయకుడు హైకోర్టులోఒకఅధికారిని ముద్దాయిగా చేసి కోర్టులో వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు రైల్వేకోడూరు పట్టణంలో ప్రచారం జోరుగా సాగుతుంది. ఇప్పటికైనా అధికార పార్టీకి చెందిన నాయకులు దీనిపై దృష్టి సారిస్తే మరిన్ని వివరాలు వచ్చే ఎన్నో సందర్భాలు ఉన్నాయి. జన్మదినం కథ దేవుడెరుగు మా ఉద్యోగాలు ఉంటాయో ఊడతాయని అన్న అనుమానాలు అధికారులలో రేకిస్తున్నాయి.